జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 12 సంచిక 92 విశాఖపట్నం గురువారం 17 డిసెంబర్ 2020 8 పేజీలు వెల : 5.00

## భారతదేశ ప్రతిష్ఠను విశ్వవ్యాప్తం చేయండి

### ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు



**చెన్నై, డిసెంబర్ 16 (ప్రజాపాలన) :** భారత కళాకారులంతా దేశ ప్రతిష్ఠను విశ్వ వ్యాప్తం చేయాలని ఉపరాష్ట్రపతి వెంకయ్యానా యు డు పిలుపునిచ్చారు. బుధవారం చెన్నైలోని 'యువర్స్ ట్రూలీ మార్గళి' ఉ త్సవాలను వర్చువల్ విధానంలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. మన నాట్యం, సంగీతంతో శాంతి, సహనం, సౌభ్రా తృత్వం పెంపొందించగలమన్నారు. కరోనా సృష్టించిన ఈ కల్లోలంతో కళాకారులు ఎక్కువ ఇబ్బందులు పడ్డారన్నారు. ఈ సమ యంలో ప్రజలకు చేరువయ్యేందుకు వర్చువల్ విధానా లను పాటించా లని సూచించారు. భవిష్యత్తులో వర్చువల్ విధానం ప్రాధాన్యత సంతరిం చుకుంటుందని ఆయన తెలిపారు. భారతీయ నృత్య, సంగీత కళలు ప్రకృతితో మమేకం చేస్తూ వ్యక్తిగత వృద్ధికి దోహదపడతాయన్నారు. మన సంస్కృతి, కళలు ప్రపంచానికి మనం ఇచ్చే ఒక బహుమతి అని అన్నారు. ప్రస్తుతం యువతకు అన్ని రకాల సంస్కృతులు, విధానాలు తెలుసుకొనే సామ ర్థ్యం, అవకాశం ఉందన్నారు. అన్నింటినీ నేర్చు కుంటూనే మన మూలాలను మరిచిపోకూడదని వారికి సూచించారు. వర్చువల్ విధానంలో జరిగిన ఈ ఉత్సవాల ఆరంభోత్సవాలను అనేక మంది ప్రముఖులు, 500లకు పైగా కళాకా రులు వీక్షించారు. యువర్స్ ట్రూలీ మార్గళి అనే కార్యక్రమంలో చెన్నై సంగీతం, నృత్యోత్సవాల సంప్రదాయాలను వర్చువల్ విధానంలో కొనసాగిస్తున్నారు. 2020 డిసెంబరు 15 నుంచి 2021 జనవరి 15వ తేదీ వరకు ఈ ఉత్సవాలు జరగనున్నాయి.

# పోలవరం నిధులివ్వండి

## ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి

**న్యూఢిల్లీ, డిసెంబర్ 16 (ప్రజాపాలన) :** దిల్లీ పర్యటనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి జగన్ మోహన్‌రెడ్డి కేంద్ర జలశక్తి శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌తో భేటీ అయ్యా రు. ఈ సందర్భంగా .. పోలవరం ప్రాజెక్టు సవరించిన అంచనాలను ఆమోదించాలని కోరా రు. ప్రాజెక్టు సవరించిన వ్యయం రూ. 55,656 కోట్లను ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు. భూసే కరణ, పునరావాస పనులకు అయ్యే ఖర్చును రీయింబర్స్ చేయాలని వినతిపత్రం అందజే శారు. రావాల్సిన నిధులను త్వరగా విడుదల చేయాలని సీఎం కోరారు. గజేంద్రసింగ్ షెకావ త్‌తో సీఎం సమావేశం దాదాపు అరగంటపాటు కొనసాగింది.

కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలిసిన జగన్ ..వరద నష్టం నిధులు మంజూరు చేయాలని, విభజన చట్టం హామీల ను పరిష్కరించాలని కోరారు. దిల్లీ పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి వెంట అమరావతి నుంచి ప్రత్యేక విమానంలో పలువురు ఎంపీలు, అధికారులు వచ్చారు. ఎంపీలు అవినాశ్‌రెడ్డి, మిథున్‌రెడ్డి, విజయసాయిరెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మార్గాని భరత్, రాష్ట్ర ప్రభుత్వ అడ్వొకేట్ జనరల్ శ్రీరాం, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్ ఉన్నారు. రెండ్రోజుల పర్యటన ముగించుకుని సీఎం అమరావతికి బయల్దేరారు. మిగతా 2లో..



## 10సార్లు దిల్లీ వెళ్లి ఏం ఒరగబెట్టారు?

### టీడీపీ అధినేత చంద్రబాబు



**అమరావతి, డిసెంబర్ 16 (ప్రజాపాలన) :** సీఎం జగన్ దిల్లీ పర్యటన కేసుల మాఫీ కోస మా? రాష్ట్ర ప్రయోజనాల కోసమా అని తెదేపా అధినేత చంద్రబాబు ప్రశ్నించారు. 10సార్లు దిల్లీ వెళ్లి రాష్ట్రానికి ఏం ఒరగబెట్టారని నిలదీ శారు. రాజమహేంద్రవరం పార్లమెంట్ పరిధి లోని తెదేపా నేతలతో చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. విశాఖ రైల్వే జోన్‌కు నిధులు, కడప ఉక్కు పరిశ్రమ, పెట్రోలియం కాంప్లెక్స్, తొలి ఏడాది ఆర్థికలోటు కింద కేంద్రం నుంచి రావాల్సిన నిధులేమైనా అడిగారా? మిగతా 2లో..

## తృణమూల్‌లో పెరుగుతోన్న అసమ్మతి..!



**కోల్‌కతా, డిసెంబర్ 16 (ప్రజాపాలన) :** పశ్చిమ బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు సమీపి స్తోన్న వేళ అక్కడి రాజకీయ వాతావరణం వేడెక్కింది. అక్కడ పాగా వేసేందు కు భాజపా ఇప్పటికే వ్యూహాలు రచిస్తోంది. ఈ నేపథ్యంలో తృణ మూల్ అధినేతకు కొత్త సవాళ్లు ఎదురవు తున్నాయి. టీఎంసీ కీలక నేత సువెందు అధికా రి పార్టీని వీడి భాజపాలో చేరేందుకు సిద్ధమయ్యారు. ఇది మరువక ముందే పార్టీలో అసమ్మతి నేతలు తమ స్వరాన్ని మిగతా 2లో..

# ప్రజాబలంతో జగన్ సీఎం అయ్యారు

- పంచాయతీరాజ్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి
- నెల్లూరు జిల్లాలో ఒక బ్రూస్లీ ఉన్నాడు: కాకాణి
- చంద్రబాబుని ఆ రాష్ట్రానికే పరిమితం చేద్దాం: మంత్రి అనిల్
- తిరుపతి ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలి :గౌతమ్‌రెడ్డి



**నెల్లూరు, డిసెంబర్ 16 (ప్రజాపాలన) :** వెంకటాచం మండలం సర్వేపల్లిలో రూర్బన్ పథకం కింద రూ. 100 కోట్లతో చేపట్టిన పను లకు పంచాయతీరాజ్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డితో కలిసి పైలాన్‌ను ఆవిష్కరిం చారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం నారాయణ స్వామి, మం త్రులు గౌతమ్‌రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, సర్వేపల్లి ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో జలజీ వన్ మిషన్ ద్వారా చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు కూడా శంకుస్థాపనలు చేశారు. అక్కడి నుంచి పూడిపర్తికి చేరుకుని నూతనంగా నిర్మిం చిన గ్రామసచివాలయం, వాటర్‌ట్యాం క్‌లు ప్రారంభించారు. అనంతరం సర్వేపల్లిలో నిర్వహించిన బహి రంగసభలో మంత్రులు మాట్లా డారు. 'ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైఎస్సార్ ఆశయాలకు కట్టుబడి ఉన్నారు. ఆయన దొడ్డిదా రిలో సీఎం కాలేదు. ప్రజా బలంతో తనను తాను నిరూపించుకొని, కష్టపడి సీఎం అయ్యారు. 19 నెలల్లోనే 90 శాతం మేనిఫెస్టో అమలు చేసిన ఘనత సీఎం జగన్ ది. ముఖ్యమంత్రి మొక్కవోని దైర్యం తో రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్నారు. వైఎస్ జగన్ ఒక సుదీర్ఘ విజన్‌తో పనిచేస్తున్నారు. టీడీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేస్తే.. వైఎస్ జగన్ బాధ్యతలు తీసుకున్నాక రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నారు. గత ప్రభుత్వాలు ఏవీ కూడా ఇంతపెద్ద ఎత్తున సంక్షేమ పథకాలను అమలు చేయలేదు. ఏ ఎన్నికల్లో అయినా మీరు మన పార్టీలో ఎవరికి ఓటు వేసినా అది వైఎస్ జగన్‌కే ఓటేసినట్లు భావించి వేయండి' అంటూ మంత్రి పెద్దిరెడ్డి పేర్కొన్నారు.

**వైఎస్ జగన్ పోరాట పటిమ దేశానికే ఆదర్శం: డిప్యూటీ సీఎం**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పోరాట పటిమ దేశానికే ఆదర్శం. కష్టపడి, ప్రజాబలంతో పార్టీని అధికారంలోకి తెచ్చారు. చంద్రబాబు దొడ్డి దారిలో, మామాకు వెన్నుపోటు పొడిచి పార్టీని లాక్కున్నాడు. మన ముఖ్యమంత్రికి మేనిఫెస్టో భగవద్గీత, ఖురాన్, బైబిల్‌తో సమానం. ప్రజల కోసం నిత్యం శ్రమించే ముఖ్యమంత్రి జగన్‌ని తిరుపతి ఎన్నికల్లో ఆశీర్వదించండి' అని డిప్యూటీ సీఎం నారాయణ స్వామి కోరారు.

**చంద్రబాబుని ఆ రాష్ట్రానికే పరిమితం చేద్దాం: మంత్రి అనిల్**

'18 నెలలోనే మన ముఖ్యమంత్రి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారు. మేనిఫెస్టోలో 90 శాతం ఇప్పటికే అమలు చేసిన ఘనత మిగతా 2లో..

## జనవరిలో చైనాకు నిపుణుల బృందం : డబ్ల్యూహెచ్‌వో




## ఫిబ్రవరి 23 నుంచి జేఈఈ మెయిన్

**న్యూఢిల్లీ, డిసెంబర్ 16 (ప్రజాపాలన) :** దేశంలోని ప్రఖ్యాత విద్యాసంస్థలైన ఐఐటీలు, ఎన్ఐటీల్లో ప్రవేశానికి నిర్వహించే జేఈఈ మెయిన్-2021 ఎంట్రన్స్ పరీక్ష షెడ్యూల్‌ను కేంద్ర విద్యాశాఖ మంత్రి రమేశ్ పోఖ్రియాల్ బుధవారం ప్రకటించారు. ఫిబ్రవరి 23 నుంచి 26 వరకు జేఈఈ మెయిన్ పరీక్షలు జరగనున్నాయని ట్విటర్ ద్వారా వెల్లడించారు. అలాగే మొత్తం నాలుగు సార్లు జేఈఈ మెయిన్ పరీక్షలు నిర్వహించను న్నట్లు కేంద్రమంత్రి తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి వచ్చిన అభ్యర్థనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. తొలిసారి ఫిబ్రవరిలో నిర్వహించనుండగా.. మార్చి, ఏప్రిల్, మే నెలల్లో మరో మూడు సార్లు పరీక్షలు నిర్వహించనున్నట్లు మంత్రి మిగతా 2లో..



PAY BACK TO SOCIETY SNEHA CLUB
SNEHA GROUP OF ORGANISATIONS 20 YEARS CELEBRATIONS
SNEHA MACS
స్నేహ మ్యూచువల్ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్
12 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకొని 32,300 మందిసభ్యులతో 40 కోట్ల టర్నోవర్‌తో ప్రగతి పథంలో దూసుకుపోతున్న సంస్థ
స్నేహక్లబ్ 20 సంవత్సరములు పూర్తి చేసుకున్న సందర్భంగా
మీ మనవళ్లకు మరియు మనవరాళ్లకు కానుకగా
మీ డిపాజిట్ 6 సం॥ కే రెట్టింపు (Double)
డిపాజిట్ మీద 6 సం||లు కాలపరిమితి తప్పనిసరి
For further details contact
8886699256, 7036355522,
9948725373, 8886699235
కార్పొరేట్ ఆఫీస్: 6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్-500 004
రిజిస్టర్ నెం. AMC/VSP/DCO/2008/2446 DATED 07-03-2008
మెయిన్ ఆఫీస్: డోర్ నెం.50-61-3,
సీతంపేట, రాజేంద్రనగర్, విశాఖపట్నం-16

# ప్రజాబలంతో జగన్ సీఎం అయ్యారు

(మొదటిపేజీ తరువాయి)

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిది. ఇవాళ ప్రజల ఇంటి ముందే పాలన సాగుతోంది. సచివాలయాల ద్వారా అన్ని పనులు జరిగిపోతున్నాయి. తిరుపతి ఎన్నికలు ముఖ్యమంత్రి పనితీరుకి, గత ప్రభుత్వం అరాచకాలకు మధ్య జరుగుతున్న ఎన్నికలుగా చెప్పవచ్చు. తిరుపతి ఎంపీ ఉపఎన్నికలో 3 లక్షల మెజారిటీతో గెలవబో తున్నాం. చంద్రబాబుని ఆ రాష్ట్రానికే పరిమితం చేద్దాం. ప్రతిపక్ష నాయకుడిగా తనకి ఇక్కడ పనిలేకనే.. బాబు పక్క రాష్ట్రంలో ఉండి పోయాడు. లోకేష్ ట్రాక్టర్‌ని ఉప్పుటేరులో పడేసినట్టే.. టీడీపీని కూడా సముద్రంలో ముంచడం ఖాయం. కోవిడ్ సాకు చూపి ముఖ్యమంత్రి ఏ పథకం కూడా ఆపలేదు. అన్ని పనులు చెప్పిన సమయానికి చేసి ముఖ్యమంత్రి గ్రేట్ లీడర్ అనిపించుకుంటున్నారు' అని మంత్రి అనిల్ కుమార్ తెలిపారు.

**తిరుపతి ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలి: గౌతమ్‌రెడ్డి**

వైఎస్ జగన్ ప్రభుత్వం మహిళల, పేదల ప్రభుత్వం. గత ప్రభుత్వం ఒట్టి ఎంవోయూల ప్రభుత్వం, మేము ఆచరణలో పారిశ్రామిక అభివృద్ధి చూపిస్తున్నాం. 18 నెలల్లోనే ధైర్యంగా ప్రజల్లోకి వస్తున్నామంటే మా ముఖ్యమంత్రి చేస్తున్న సంక్షేమం, అభివృద్ధే కారణం. వచ్చే తిరుపతి ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి పిలుపునిచ్చారు.

**బాబు విజన్ 2020 అనేవాడు.. 2020లో కరోనా వచ్చింది: కాకాణి**

తిరుపతి ఎంపీ బల్లి దుర్గాప్రసాద్ మృతి పార్టీకి తీరనిలోటు. రేపు జరగబోయే తిరుపతి ఉపఎన్నికలో అభ్యర్థి ఎవరైనా వైఎస్సార్‌సీపీ అఖండ మెజారిటీతో గెలిపించాలి. గతంలో చంద్రబాబు విజన్ 2020 అనేవాడు. అంటే 2020లో కరోనా వచ్చింది. మళ్లీ విజన్ 2029 అంటున్నాడు. అప్పుడేం విపత్తు వస్తుందో..?. అప్పట్లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉన్న టైంలో పనిచేయడం ఇష్టం లేకపోతే దొంగ సంతకం పెట్టేవాడు. మంచికో సంతకం, చెడుకో సంతకం పెట్టే కుటిల నీతి చంద్రబాబు నైజం. వచ్చే తిరుపతి ఉపఎన్నికల్లో టీడీపీకి డిపాజిట్లు రాకుండా చేయాలి. నామినేటెడ్ పదవుల్లో, కాంట్రాక్టుల్లో, మహిళలకు, బీసీ, ఎస్సీ, ఎస్టీలకు 50 శాతం రిజర్వేషన్ ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదే. నెల్లూరు జిల్లాలో ఒక బ్రూస్లీ ఉన్నాడు. ఆయనే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి. సోమిరెడ్డికి ఈ సారి సర్వేపల్లి వైపు కన్నెత్తి చూసే దమ్ములేదు అంటూ కాకాణి గోవర్ధన్ రెడ్డి ఫైర్ అయ్యారు.

# 10సార్లు ఢిల్లీ వెళ్లి ఏం ఒరగబెట్టారు?

(మొదటిపేజీ తరువాయి)

అని సీఎంను ప్రశ్నిం చారు. ఆరోజేం చెప్పారు? ఈరోజేం చేస్తున్నారని నిలదీశారు. అప్పుడు మెడలు వంచుతామని చెప్పి.. ఇప్పుడు సాష్టాంగ ప్రణామాలు చేస్తున్నారని చంద్రబాబు ఎద్దేవా చేశారు. నిష్పాక్షికంగా స్థానిక ఎన్నికలు జరిగితే ఓటమి తప్పదనే భయంతోనే కరోనా వ్యాక్సిన్ పంపిణీ నాటకాన్ని తెరపైకి తెచ్చారని ఆక్షేపిం చారు. స్థానిక ఎన్నికలు ఎప్పుడొచ్చినా సిద్ధంగా ఉండాలని శ్రేణులకు ఆయన దిశానిర్దేశం చేశారు.

**గోదావరి జిల్లాల్లో పులివెందుల మార్కు ఫ్యాక్షనిజం**

తిరుపతి పార్లమెంట్ ఉప ఎన్నికలో తెదేపా గెలు పుతో వైకాపా దుర్మార్గాలకు అడ్డుకట్ట వేయాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనార్టీల్లోని బాధితులంతా ఏకమై వైకా పాకు బుద్ధి చెప్పాలన్నారు. వైకాపా దాడుల్లో అన్ని వర్గాలూ బాధితులేనని ఆయన ఆరోపిం చారు. తెదేపాతో ప్రారంభించి అన్ని వర్గాలపైనా దౌర్జన్యాలకు తెగబడ్డారన్నారు. ప్రశాంతమైన గోదావరి జిల్లాల్లోనూ పులివెందుల మార్కు ఫ్యాక్షనిజం తెచ్చారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఇసుక, మైనింగ్, ఉపాధి, ఉద్యోగాలు, పెట్టుబడులు అప్పుడెలా ఉన్నాయి.. ఇప్పుడు పరిస్థితేంటని చంద్రబాబు నిలదీశారు. తెదేపా పాలనలో అన్ని వర్గాలకు సామాజిక న్యాయం జరిగితే ఇప్పుడు పదవులన్నీ ఒకే వర్గానికి కట్టబెడుతున్నారని ఆరోపించారు. ఇన్‌పుట్ సబ్సిడీ, సున్నావడ్డీలపై జగన్ చెప్పినవన్నీ అబద్ధాలేనని విమర్శించారు. సురక్షిత తాగునీరు ఇవ్వలేని వాళ్లకు పాలించే యోగ్యత లేదన్నారు. బాధిత ప్రజలంతా తిరగబడితే వైకాపా తోక ముడవటం ఖాయమని చంద్రబాబు చెప్పారు.

# ఫిబ్రవరి 23 నుంచి జేఈఈ మెయిన్

(మొదటిపేజీ తరువాయి)

ప్రకటించారు. తదుపరి సెషన్లలో పరీక్షలు జరిగే తేదీలను తర్వాత ప్రకటిస్తామన్నారు. ప్రతి సెషన్ పరీక్షా ఫలితాలను నాలుగైదు రోజుల్లోనే ప్రకటించాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. తెలుగు, ఇంగ్లీష్, హిందీ, బెంగాలీ, గుజరాతీ, అస్సామీ, కన్నడ, మరాఠీ, పంజాబ్, తమిళ్, ఉర్దూ, ఒడియా, మలయాళం.. ఇలా మొత్తం 13 భాషల్లో కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ జరగనుందని మంత్రి తెలిపారు. అలాగే ఈ సారి పరీక్ష విధానంలో కూడా మార్పులు చేశారు.

90 ప్రశ్నలకు గాను 75 ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాల్సి ఉంటుందని, లేదంటే కెమిస్ట్రీ, ఫిజిక్స్, మ్యాథ్స్ విభాగాల్లో 30 ప్రశ్నలకు 25 ప్రశ్నలకు సమాధానం ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఎవరైనా విద్యార్థి నాలుగుసార్లూ పరీక్షకు హాజరైతే ఎందులో ఎక్కువ మార్కులు వస్తే దాన్ని జాతీయ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) పరిగణనలోకి తీసుకుంటుందని తెలిపారు. జేఈఈ మెయిన్ కోసం డిసెంబర్ 16 నుంచి జనవరి 16 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చాన్నారు. అప్లికేషన్ ఫారంలను jeemain.nta.nic.in నంచి డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు.

# జనవరిలో చైనాకు నిపుణుల బృందం :డబ్ల్యూహెచ్‌వో

**న్యూఢిల్లీ, డిసెంబర్ 16 (ప్రజాపాలన) :** కొవిడ్-19 పుట్టుకపై విచారించేందుకు వచ్చే జనవరిలో అంతర్జాతీయ నిపుణుల బృందం చైనాను సందర్శించనుంది. ఈ మేరకు ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్‌వో) బుధవారం అధికారికంగా వెల్లడించింది. డబ్ల్యూహెచ్‌వో ప్రతినిధి హెడిన్ హాల్‌డర్సన్ ఓ మీడియాతో మాట్లాడుతూ.. వచ్చే ఏడాది జనవరిలో అంతర్జాతీయ నిపుణుల బృందం చైనా పర్యటనకు వెళ్లనున్నట్లు చెప్పారు. వారు వైరస్ ఎక్కడ పుట్టిందనే విషయంపై విచారణ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా కరోనా వైరస్ వ్యాప్తి చెంది ఏడాది కాలం పూర్తైంది. ఇప్పటివరకూ ఆ మహమ్మారి ప్రపంచవ్యాప్తంగా 10లక్షలకు పైగా బాధితులను బలితీసుకుంది.

అంతేకాకుండా ఏడు కోట్లకు పైగా జనం దాని బారిన పడ్డారు. అయితే ఈ వైరస్ ఎక్కడ పుట్టింది? అనే విషయం మాత్రం సర్వత్రా మిస్టరీగా ఉండిపోయింది.

ఆ విషయాల్ని కనుగొనేందుకు చైనాకు అంతర్జాతీయ నిపుణుల బృందాన్ని పంపే విషయమై డబ్ల్యూహెచ్‌వో నెలల తరబడి పనిచేస్తోంది. కాగా ఐరాస ఆరోగ్య విభాగం వైరస్ పుట్టుకపై దర్యాప్తు చేపట్టేందుకు ఇప్పటికే జులైలో ఓ బృందాన్ని బీజింగ్‌కు పంపిన విషయం తెలిసిందే.

మొదట పరిశోధకులు చైనాలోని వుహాన్‌లోని విదేశీ జంతు మాంస విక్రయ మార్కెట్లో.. వైరస్ జంతువుల నుంచి మనుషులకు సంక్రమించిందని అభిప్రాయపడ్డారు. కానీ ప్రస్తుతం వైరస్ వ్యాప్తికి ఆ మార్కెట్ కారణం కాకపోవచ్చు అని సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.

# లీడర్లు కావాలి

**కాకినాడ, డిసెంబర్ 16 (ప్రజాపాలన) :** ఏడాది కావస్తున్నా ఆ నియోజకవర్గంలో సరైన నేత లేరు. టీడీపీని ముందుండి నడిపించే నాయకుడు లేరు. చంద్రబాబు సయితం ఈ నియోజకవర్గాన్ని చూసీ చూడనట్లు వదిలేస్తున్నారన్న టాక్ విన్పిస్తుంది. తూర్పు గోదావరి జిల్లా రామచంద్రాపురం నియోజకవర్గంలో ఇప్పుడు టీడీపీకి సరైన లీడర్ లేరు. తోట త్రిమూర్తులు పార్టీని వీడి వెళ్లి ఏడాది అవుతున్నా అందుకు ప్రత్యామ్నాయంగా నేత దొరకకపోవడం సుదీర్ఘకాలం అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీకి సాధ్యం కావడం లేదు. ఒక్క నేత పార్టీని వీడి వెళితే వంద మందిని తయారు చేస్తానని చంద్రబాబు తరచూ చెబుతుంటారు. టీడీపీ నాయకులను తయారు చేసే ఫ్యాక్టరీ అని చంద్రబాబు గొప్పలు చెప్పుకుంటారు. కానీ రామచంద్రాపురం విషయానికి వచ్చేసరికి అది సాధ్యం కావడం లేదు. గత ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీ చేసి ఓటమి పాలయిన తోట త్రిమూర్తులు వైసీపీలోకి వెళ్లిపోయారు. ఆయన స్థానంలో మరొక నేత చంద్రబాబుకు దొరకడం లేదు. రామచంద్రాపురం నియోకవర్గం అంటే కాపు వర్సెస్ శెట్టిబలిజ అన్న రీతిలో ఫైట్ సాగేది. తోట త్రిమూర్తులకు టీడీపీ లో మంచి ప్రాధాన్యత దక్కేది. తోట త్రిమూర్తులు కాపు సామాజిక వర్గానికి చెందిన నేత కాగా, పిల్లి సుభాష్ చంద్రబోస్, చెల్లుబోయిన వేణుగోపాల్ లు శెట్టిబలిజ సామాజికవర్గానికి చెందిన వారు. దీంతో ఇక్కడ పోటీ రసవత్తరంగా సాగేది. తోట త్రిమూర్తులు, పిల్లి సుభాష్ చంద్రబోస్ లు ఇక్కడ స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేసి గెలిచిన సందర్భాలు కూడా ఉన్నాయి. పార్టీ కాకుండా ఇక్కడ వ్యక్తిగత ఇమేజ్ ఎక్కువగా గెలుపునకు కారణమవుతుందని చెప్పవచ్చు. అందుకే రామచంద్రాపురం నియోజకవర్గంలో పార్టీల కంటే వ్యక్తులకే ఎక్కువ ప్రాధాన్యత ఉంటుంది. అయితే ఇప్పుడు తోట త్రిమూర్తులు పార్టీని వీడి వెళ్లిన తర్వాత రామచంద్రాపురం నియోజకవర్గంలో సరైన నేత చంద్రబాబుకు దొరకడం లేదు. నామమాత్రంగా పెట్టినా అది వృధా అని చంద్రబాబు భావిస్తున్నారు. బలమైన నేత తిరిగి ఎవరో ఒకరు పార్టీలోకి వస్తేనే ఇక్కడ టీడీపీ బలోపేతం అవుతుం దని భావిస్తున్నారు.

# కడప వైసీపీలో రచ్చ


**కడప, డిసెంబర్ 16, (ప్రజాపాలన) :** వైసీపీ రాజకీయాలు వేడెక్కాయా ? ఇక్కడ ఇప్పటి వరకు పార్టీకి అనుకూలంగా ఉన్న ఇద్దరు కీలక నేతల మధ్య పొరపొచ్చాలు చోటు చేసుకున్నాయా ? ఇద్దరు నేతలు ఒకరిపై ఒకరు అధిష్టానానికి ఫిర్యాదులు చేసుకున్నారా ? అంటే.. ఔననే అంటున్నారు కడప జిల్లా వైసీపీ నాయకులు. సీఎం జగన్ సొంత జిల్లాలో ఈ ఇద్దరు నేతల ఫిర్యాదులతో కడప రాజకీయం వేడెక్కినట్టే తెలుస్తోంది. ఇంతకు ఇక్కడ రాజకీయం వేడెక్కించిన ఆ ఇద్దరు నేతలు ఎవరో కాదు కడప ఎంపీ అవినాష్ రెడ్డి, ప్రభుత్వ చీఫ్‌విప్ గడికోట శ్రీకాంత్ రెడ్డి. ఇటీవల కాలంలో కడప జిల్లాలో టీడీపీ దూకుడు పెంచుతోంది. జగన్ సైతం జిల్లాలో టీడీపీకి చిన్న స్పేస్ కూడా ఇవ్వకూడదని ఎంపీ అవినాష్‌రెడ్డికి ప్రత్యేకంగా సూచించడంతో ఆయన జిల్లా వ్యాప్తంగా సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు.

ముఖ్యంగా ఇటీవల వచ్చిన అకాల వర్షాలకు దెబ్బతిన్న ప్రాంతాల్లో పర్యటించి రైతులను ఓదారుస్తున్నారు. సహజంగా ఏ ప్రజాప్రతినిధి అయినా.. ఇది చేసేదే. అయితే.. ఈ క్రమంలో తనకు సమాచారం లేదని.. తనకు చెప్పకుండా ఎంపీ ఇలా పర్యటనలు చేయడమేంటని చీఫ్ విప్‌గా ఉన్న గడికోట శ్రీకాంత్ రెడ్డి వ్యాఖ్యలు సంధించారు. ఈ వ్యాఖ్యలు జిల్లా రాజకీయాల్లో ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఈ వ్యాఖ్యలపై ఎంపీ స్పందిస్తూ తనకు సీఎం పర్మిషన్ ఉందని.. తాను జిల్లా ఎంపీనని.. తనకు ఎక్కడైనా తిరిగే స్వేచ్ఛ ఉందని ప్రశ్నించారు. ఇది చిలికి చిలికి ఆధిపత్య పోరుకు దారితీసింది. వాస్తవానికి గడికోట శ్రీకాంత్ రెడ్డి నియోజకవర్గం రాయచోటి కడప జిల్లాలో ఉన్నా అది రాజంపేట పార్లమెంటు పరిధిలో ఉంది. అయినా అవినాష్ రెడ్డి జిల్లా అంతటా పర్యటించడంతో రాయచోటికి కూడా వెళ్లారు. ఇక రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి మద్దతు కూడా అవినాష్‌రెడ్డికే ఉందట. దీనిని బట్టి శ్రీకాంత్‌రెడ్డికి మిథున్‌రెడ్డితోనూ ఎక్కడో గ్యాప్ వచ్చినట్టే కనిపిస్తోంది. ఈ పరిణామాలతో విసుగుచెందిన గడికోట.. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తర్వాత విషయాన్ని సీఎం జగన్ దృష్టికి తీసుకువెళ్లారని సమాచారం. అయితే.. జగన్ ఈ విషయాన్ని విని కూడాపట్టించుకోలేదని సమాచారం. కానీ, స్థానికంగా కలిసి మెలిసి ఉన్న నాయకులు ఇప్పుడు తుఫాను బాధితులను పరామర్శించే విషయంలో రాజకీయం చేసుకోవడం సర్వత్రా విస్మయానికి గురి చేస్తోందని.. ఇది రాజకీయ వైరుద్ధ్యంగా మారితే మున్ముందు పార్టీకి ఇబ్బందేనని అంటున్నారు పరిశీలకులు. ప్రస్తుతం ఈ టాపిక్ వైసీపీ వర్గాల్లో ముఖ్యంగా కడపలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ పరిణామాలన్ని ఎంతో సన్నిహితులు అయిన జగన్‌కు, గడికోట శ్రీకాంత్ రెడ్డికి మధ్య గ్యాప్ పెరిగిందా ? అన్న సందేహాలకు మరింత ఊతమిచ్చేలా ఉన్నాయనే చర్చలు నడుస్తున్నాయి.

## పార్లమెంట్ భవనానికి 'డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ పార్లమెంట్ హౌస్'గా పేరు పెట్టాలి



దేశ రాజధాని ఢిల్లీలో కొత్తగా నిర్మించే పార్లమెంట్ భవనానికి 'డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ పార్లమెంట్ హౌస్"గా పేరు పెట్టాలనే డిమాండ్ కు మద్దతు కోరుతూ మహాజన సోషలిస్టు పార్టీ జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగకు వినతిపత్రం అందజేస్తున్న అఖిల భారత ఎస్సీ ఎస్టీ సంఘాల ఐక్య కార్యాచరణ తెలుగు రాష్ట్రాల అధ్యక్షుడు కె మహేశ్వర రాజ్. కొత్తగా నిర్మిస్తున్న పార్లమెంట్ ఆవరణలో భారీ సైజ్ లో డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేయాలనే డిమాండ్ కు కూడా మద్దతు కోరారు. ఈ సందర్భంగా మంద కృష్ణ మాదిగ సానుకూలంగా స్పందించడంతో పాటు వారి సంస్థ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తానని, ఈ విషయంలో తెలుగు రాష్ట్రాలలో నిర్వహించే అన్ని రకాల కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు ఇస్తామని మంద కృష్ణ మాదిగ హామీ ఇచ్చినట్లు మహేశ్వర రాజ్ తెలిపారు.



జాతీయ మాలల ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు ఆవుల బాలనాదం మద్దతు కోరుతున్న మహేశ్వర రాజ్

# తృణమూల్‌లో పెరుగుతోన్న అసమ్మతి..!

(మొదటిపేజీ తరువాయి)

పెంచారు. తాజాగా పార్టీ సీనియర్ ఎంపీ సునీల్ మండల్ తో పాటు మరో కీలక నేత జితేంద్ర తివారీ, సువెందుకు మద్దతుగా నిలబడ్డారు. సంస్థాగత సమస్యలను పార్టీ నాయకత్వం సకాలంలో పరిష్కరించడం లేకపోవడంవల్లే ఇటువంటి సమస్యలు వస్తున్నాయని ఆరోపించారు. ఎన్నికలు సమీపిస్తోన్న సమయంలో ఈ తాజా పరిణామాలు దీదీకి తలనొప్పిగా మారినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. బర్ధమాన్ పుర్బా లోక్‌సభ స్థానం నుంచి రెండు సార్లు గెలుపొందిన సునీల్ మండల్ తృణమూల్ రెబల్‌నేతకు మద్దతుగా బహి రంగంగా మాట్లాడటం పార్టీలో కలవరం రేపిం ది. పార్టీలో నెలకొన్న అంతర్గత పోరు, అవినీతిని నియంత్రించడంలో పార్టీ నాయకత్వం సరైన విధంగా స్పందించడంలేదని సునీల్ ఆరోపించా రు. 'సువెందు అధికారి మంచి నేత, అంతేకాకుండా బలమైన మాస్ బేస్ ఉన్న వ్యక్తి. ఆయన పార్టీని వీడటం ఎన్నికల్లో తృణమూల్‌కు తీవ్ర ప్రభావం చూపిస్తుంది. పార్టీలో ఎన్నో సమస్యలున్నప్పటికీ వాటిని పరిష్కరించడంలో నాయకత్వం విఫలమయ్యింది. పాతవారితో కలిసి కొత్తవారు కలిసి పనిచేయాలని పార్టీ నాయకత్వం సూచిస్తోంది. కానీ, అది సాధ్యమయ్యే పనికాదు' అని సునీల్ మండల్ పేర్కొన్నారు. అయితే, సువెందును కలుస్తారనే ఊహాగానాలపై మండల్‌ను మీడియా ప్రశ్నించగా.. సువెందు అధికారికి నాకు ఎన్నో ఏళ్లనుంచి పరిచయం ఉందని సునీల్ మండల్ జవాబిచ్చారు. ఇక, మరో కీలక నేత జితేంద్ర తివారీ కూడా గతకొద్ది రోజులుగా పార్టీ నాయకత్వంపై అసంతృప్తితో ఉన్నారు. తమ ప్రాంతానికి వచ్చిన కేంద్ర నిధులను రాజకీయ అవసరాలకు వాడుకుంటున్నారని రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. పార్టీ అంతర్గత విబేధాలపై ప్రశ్నించిన వారిని పార్టీనుంచి వెళ్లిపోవాలని అధికారపార్టీ మంత్రులే సూచిస్తున్నట్లు ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. అంతేకాకుండా తృణమూల్‌లో మమతా బెనర్జీ తర్వాత అత్యంత ముఖ్యమైన మాస్ లీడర్ సువెందు అధికారి అని ఆయనను పొగడ్తలతో ముంచెత్తారు. బర్ధమాన్ పుర్బాలో జరిగిన ర్యాలీలో ఈ విధంగా స్పందించిన తివారీ, పార్టీ తరపున ఇదే చివరి ప్రచారం కావచ్చని అభిప్రాయపడ్డారు. దీంతో జితేంద్ర తివారీ కూడా పార్టీ వీడుతారనే ప్రచారం మొదలయ్యింది. ఇదిలాఉంటే, బెంగాల్ అటవీశాఖ మంత్రి రాజీవ్ బెనర్జీ కూడా పార్టీలోని ఓ వర్గంపై బహిరంగంగానే విమర్శలు గుప్పించారు. ఇలా అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. కీలక నేతలు వరుసగా అసమ్మతి స్వరాన్ని పెంచడంతో పార్టీ అధినాయకత్వంపై ఒత్తిడి పెరిగినట్లు తెలుస్తోంది.

# విజయవాడలో బీజేపీ మెరుపు ధర్నా


**అమరావతి, డిసెంబర్ 16 (ప్రజాపాలన) :** విజయవాడలో బీజేపీ మెరుపు ధర్నా చేపట్టిం ది. గతంలో కృష్ణా పుష్కరాల సందర్భంగా కూల్చివేసిన దేవాలయాలు వెంటనే పునఃనిర్మించాలని డిమాండ్ చేస్తూ ప్రకాశం బ్యారేజీ సమీపంలోని శనీశ్వర ఆలయం వద్ద ఆ పార్టీ శ్రేణులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు మాట్లా డుతూ...పుష్కరాల సమయంలో కూలగొట్టిన ఆలయాలన్నింటినీ తిరిగి నిర్మించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా చర్చిల నిర్మాణం కోసం ప్రభుత్వం కేటాయించిన నిధుల వివరాలు వెల్లడించిన సోము వీర్రాజు వైకాపా ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. "చంద్రబాబు హయాంలో పుష్కరాల పేరు చెప్పి అనేక ఆలయాలు పడగొట్టారు. ఆనాడు భాజపాలో ఉన్న వెల్లంపల్లి శ్రీనివాస్ ఆలయాలు కట్టాలంటూ ఆందోళన చేశారు. ఇప్పుడు దేవాదాయశాఖ మంత్రిగా దర్గాలు కడతామని చెబుతున్నారు. సీఎం జగన్‌కు హిందూ సంప్రదాయాలపై నమ్మకం, గౌరవం లేదు. చంద్రబాబు కూడా పడగొట్టిన ఆలయాలపై మాట్లాడాలి. దర్గాలకు రూ. 5కోట్లు, చర్చిల నిర్మాణాలకు రూ. 24 కోట్లు కేటాయించారు. చర్చిల నిర్మాణానికి ప్రభుత్వ ధనాన్ని ఏవిధంగా వినియోగిస్తున్నారు. రాష్ట్రంలో దేవాదాయశాఖ పనితీరు ఆందోళనకరంగా ఉంది. మంత్రి వెల్లంపల్లి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలి" అని సోము వీర్రాజు డిమాండ్ చేశారు. రేపు అమరావతిలో జరిగే బహిరంగసభకు మద్దుతగా భాజపా నుంచి ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు.

# తేజస్వీ యాదవ్ ఇంకా ఆశ

పాట్నా, డిసెంబర్ 16, (ప్రజాపాలన) : బీహార్ లో కొత్త ప్రభుత్వం ఏర్పడినా ఆర్జేడీ మాత్రం తన ప్రయత్నాలను ఆపడం లేదు. కొద్ది తేడాతో అధికారం చేజారడంతో ఆర్జేడీ అధినేత తేజస్వి యాదవ్ బాగా డీలా పడ్డారు. అందుకే ఆయన నిత్యం మంత్రులపైనా, ప్రభుత్వంపైన అవినీతి ఆరోపణలు చేస్తున్నారు. ముఖ్యంగా నితీష్ కుమార్ పై వ్యక్తిగత మాటల దాడిని తేజస్వి యాదవ్ ప్రారంభించారు. నితీష్ కుమార్ ను వ్యతిరేకించే వారు తమతో జట్టుకడతారన్న ఆశాభావంతో తేజస్వి యాదవ్ ఉన్నారు. ఇటీవల రాంవిలాస్ పాశ్వాన్ మృతి చెందడంతో ఏర్పడిన రాజ్యసభ స్థానాన్ని బీజేపీ తన పార్టీకి చెందిన సుశీల్ కుమార్ మోదీకి ఇచ్చింది. అయితే ఈ సమయంలో చిరాగ్ పాశ్వాన్ ను తన వద్దకు చేర్చుకోవాలని తేజస్వి యాదవ్ ప్రయత్నించారు. చిరాగ్ పాశ్వాన్ తల్లిని సుశీల్ కుమార్ మోదీపై పోటీకి నిలపాలని ప్రయత్నించారు. కానీ చిరాగ్ పాశ్వాన్ నుంచి ఎటువంటి స్పందన రాలేదు. దీంతో సుశీల్ కుమార్ మోదీ రాజ్యసభకు పోటీ లేకుండానే ఎన్నికయ్యారు. మరోవైపు తేజస్వి యాదవ్ అవకాశం కోసం ఎదురు చూస్తున్నారు. నితీష్ కుమార్ ను బీజేపీ ఎంతోకాలం ముఖ్యమంత్రి పదవిలో కొనసాగించదన్న అంచనాలో ఉన్నారు. అందుకే జేడీయూ నేతలతో కొంత సఖ్యత పాటించాలని తేజస్వి యాదవ్ భావిస్తున్నారు. సామాజిక వర్గాల పరంగా కొందరు సీనియర్ నేతలను జేడీయూ ఎమ్మెల్యేలతో సఖ్యత కొనసాగించాలని తేజస్వి యాదవ్ ఆదేశించినట్లు చెబుతున్నారు. నితీష్ కుమార్ ను పదవి నుంచి దించితే జేడీయూ ఎమ్మెల్యేలు తమకు మద్దతు పలికేలా ఇప్పటి నుంచే తేజస్వి యాదవ్ పనులు ప్రారంభించినట్లు చెబుతున్నారు. ఈ మేరకు ఆర్జేడీ ముఖ్యనేత ఒకరు ఇదే పనిలో ఉన్నారని తెలుస్తోంది. బీజేపీ కంటే జేడీయూ ఎమ్మెల్యేలే తమ వైపునకు వచ్చేందుకు అవకాశాలుండటంతో ఆ ప్రయత్నంలో తేజస్వి యాదవ్ ఉన్నారు. మరి తేజస్వి యాదవ్ ప్రయత్నాలు ఏమేరకు ఫలిస్తాయో చూడాలి మరి.

# పవన్‌తో దోస్తికి బాబు ప్రయత్నాలు

**విజయవాడ, డిసెంబర్ 16, (ప్రజాపాలన) :** రాజకీయంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఎదుర్కొంటున్న విమర్శలు అన్ని కావు. ఒక రాజకీయ పార్టీకి ఉండాల్సిన అర్హతలు, ప్రధాన ఆకర్షణ, బలమైన సామాజిక వర్గం, సినీ గ్లామర్ ఇలా ఎన్నో అంశాలు పవన్ కు కలిసి వచ్చేవే. రాజకీయంగా వాటిని ఉపయోగించుకుంటూ, పార్టీని అధికారంలోకి తీసుకురావాల్సిన పవన్ రాజకీయంగా ఇప్పటికీ ఎన్నో రకాల ఇబ్బందులను ఎదుర్కొంటూనే ఉన్నారు. పెద్దగా రాజకీయ అనుభవం లేకపోవడం, సరైన వ్యూహరచన కొరవడటం, పార్టీలో బలమైన నాయకుల కొరత, ఇలా ఎన్నో లోటుపాట్లు జనసేనలో నెలకొన్నాయి. బిజెపి అండదండలు ఉంటే, ఇవే మీ అవసరం లేదని, ఆ పార్టీ సహకారంతో సులువుగా అధికారంలోకి రావచ్చని, నమ్మి ఆ




పార్టీతో పొత్తు పెట్టుకున్నారు. కానీ మొదటి నుంచి బిజెపి వైఖరి జనసేన విషయంలో అనుమానాస్పదంగానే ఉంటూ వస్తోంది. బీజేపీతో తమకు పొత్తు ఉండదని జనసేన గొప్పగా చెప్పుకుంటున్నా, బిజెపి మాత్రం ఎక్కడా అంశాన్ని హైలెట్ చేసుకోవడం లేదు. ఎన్నికలలో పోటీ చేస్తే జనసేన మద్దతు తమకు తప్పనిసరిగా అవసరం అనే కోణంలో ఆలోచిస్తోంది తప్ప, జనసేన కు రాజకీయంగా చేయూత అందించేందుకు బిజెపి పెద్దగా ఇష్ట పడడం లేదు. ప్రస్తుతం తిరుపతి పార్లమెంటు ఉప ఎన్నికలపై జనసేన ఎన్నో ఆశలు పెట్టుకుని ఉండగా, ఏపీ బీజేపీ అధ్యక్షుడు సోము వీర్రాజు ఆ ఎన్నికల్లో జనసేన బలపరిచిన బీజేపీ అభ్యర్థి పోటీ చేస్తారని చెప్పడం జనసేనకు తీవ్ర ఆగ్రహం కలిగిస్తోంది. మిత్రపక్షంగా ఉన్న తమకు కనీసం ముందస్తుగా సమాచారం ఇవ్వకుండా, ఆ విధంగా వ్యాఖ్యానించడం సరికాదని మండిపడుతోంది. అసలు ఆ స్థానం నుంచి ఎవరు పోటీ చేయాలి అనే విషయం పైన ఒక కమిటీ కూడా వేసుకున్నారు. ఆ కమిటీ ఏమి తేల్చకుండానే వీర్రాజు ప్రకటన చేయడం ఖచ్చితంగా తమను అవమానించడానికే అనే విషయాన్ని జనసేన సీరియస్ గా తీసుకుంది. ఈ నేపథ్యంలోనే బిజెపికి దూరంగా జరిగేందుకు జనసేన సిద్ధమవుతున్నట్లుగా కనిపిస్తోంది. ఈ పరిణామాలను జాగ్రత్తగా పరిశీలిస్తున్న టిడిపి అధినేత చంద్రబాబు జనసేన ను దగ్గర చేసుకునేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టినట్టు తెలుస్తోంది. బీజేపీతో పవన్ తెగదెంపులు చేసుకుంటే, టిడిపి జనసేన కలిసి పొత్తు పెట్టుకుని ముందుకు వెళితే, అధికారం దక్కించుకోవడం అంత కష్టమేమీ కాదు అనేది చంద్రబాబు లాజిక్. అందుకే 2024 లోపు పవన్ తమ దారిలోకి వస్తే తమకు అధికారం దక్కినట్టే అని టిడిపి ఆశలు పెంచుకుంటోంది.

# నెట్టెం రఘురామ్‌కు దారేదీ

**విజయవాడ, డిసెంబర్ 16, (ప్రజాపాలన) :** టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి నెట్టెం రఘురాంకు దేవుడు అనుగ్రహించినా.. పూజారి కరుణించడం లేదన్నట్టుగా ఉంది పరిస్థితి. ఎప్పుడో 90లలో చక్రం తిప్పిన నెట్టెం రఘురాంకు ఇటీవల చంద్రబాబు పిలిచి పదవి ఇచ్చారు. ఏకంగా విజయవాడ పార్లమెంటరీ పార్టీ ఇంచార్జ్‌ను చేశారు. నిజానికి పార్టీలో ఇటీవల కాలంలో ఇంత పెద్ద గుర్తింపు వస్తుందని బహుశ.. నెట్టెం కూడా ఊహించి ఉండరు. ఆయనకు ఈ పదవి దక్కడంపై సొంత పార్టీ నేతల్లోనే అసహనాలు, అసంతృప్తులు పెల్లుబికాయి. జనాలు మర్చిపోయిన ఈ అవుట్ డేటెడ్ లీడర్‌కు ఈ పదవా ? అని నోరెళ్లబెట్టారు. విజయవాడ పార్లమెంటు పరిధిలో కమ్మ సామాజిక వర్గం ఎక్కువగా ఉండడంతోపాటు.. బీసీలు కూడా ఎక్కువే. ఈ రెండు వర్గాలను సమన్వయం చేసుకుంటూ పార్టీని ముందుకు నడిపిస్తారని నెట్టెం రఘురాంపై చంద్రబాబు చాలానే ఆశలు పెట్టుకునే ఆయనకు విజయవాడ పార్లమెంటు పగ్గాలు అప్పగించారు. ఇక చంద్రబాబు ప్రకటన అనంతరం నెట్టెం రెండు



సార్లు విజయవాడలో పార్టీ కార్యాలయానికి వచ్చారు. పార్టీ పరిస్థితి తెలుసుకునేందుకు ప్రయత్నించారు. ఇదే జిల్లాకు చెందిన నాయకుడు కావడంతో పాటు ఇదే పార్లమెంటు పరిధిలోని జగ్గయ్యపేట నుంచి వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలవడం తో పాటు మంత్రిగా పనిచేసిన సీనియర్ నాయకుడు కావడంతో ఆయనకు కొత్తగా తెలియాల్సిన అవసరం లేదు. ఈ క్రమంలోనే ఇన్‌చార్జ్ హోదాలో పార్లమెంటరీ నియోజక వర్గ పరిధిలోని నాయకులతో అనుబంధం పెంచుకునేందుకు నెట్టెం రఘురాం ప్రయత్నించారు. అయితే అనూహ్యంగా ఆయనకు చేదు అనుభవాలు ఎదురవుతున్నాయి. ఆయన తాజా సమావేశానికి ఎంపీ కేశినేని నాని అందుబాటులోకి రాలేదు. ఆయన వర్గంగా పేరున్న నాగుల్ మీరా కూడా నెట్టెం సమావేశానికి హాజరు కాలేదు. ఇక, దేవినేని ఉమా బిజీగా ఉన్నానని చెప్పి తప్పించుకున్నారని పార్టీలో పెద్ద చర్చ సాగుతోంది. ఉమాకు నెట్టంకు విజయవాడ పార్లమెంటరీ పార్టీ పగ్గాలు ఇవ్వడం ఎంత మాత్రం ఇష్టంలేదన్న గుసగుసలు కృష్ణా టీడీపీ వర్గాల్లో వినిపిస్తున్నాయి. ఇక దేవినేని వర్సెస్ నెట్టెం రఘురాం మధ్య దశాబ్దాల వైరం ఉంది. అయితే నెట్టంతో ఇప్పుడు ఎంపీ నాని కూడా అంటీముట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. ఇక, బుద్ధా వెంకన్న కూడా ఆయనను కేవలం ఫోన్‌లోనే పలకరించినట్టు తెలుస్తోంది. కరోనా నేపథ్యంలో పార్టీ నాయకులు దూరంగా ఉన్నారని.. మరో వారంలో మళ్లీ సమావేశం ఏర్పాటు చేస్తానని చెప్పిన నెట్టెం రఘురాం ఇప్పటి వరకు మళ్లీ విజయవాడ వైపు చూడకపోవడం గమనార్హం. ఇదీ పరిస్థితి. ఇలాంటి మనస్తత్వాలు ఉన్న నేతలతో నెట్టెం రఘురాం పార్టీ బండిని ఎంత వరకు లాక్కొస్తారన్నది ప్రశ్నార్థకమే.

# మత్స్యకారుల మధ్య రాజకీయ రంగు

**ఒంగోలు, డిసెంబర్ 16, (ప్రజాపాలన) :** ప్రకాశం జిల్లా చీరాలలో మత్స్యకారుల మధ్య వివాదం రాజకీయ రంగు పులుముకుంది. మత్స్యకారులు కరణం, ఆమంచి వర్గీయులుగా విడిపోయారు. మత్స్యకారుల మధ్య సమస్యని పరిష్కరించేందుకు వచ్చిన ఎంపి మోపిదేవి వెంకటరమణ సమక్షంలోనే ఇరు వర్గాలు బాహాబాహికి దిగారు. ఉద్రిక్తంగా మారిన చీరాల సముద్ర తీర ప్రాంతం రాజకీయ రచ్చకు తెరలేపింది. వాడరేవులో ఆమంచి వర్గీయులపై దాడి జరిగితే, ఇటు కఠారివారి పాలెంలో కరణం బలరామ్ వర్గీయులపై దాడి జరిగింది. రెండు వర్గాలు దాడులకు తెగబడ్డారు. మత్స్యకారుల దాడులు చివరికి అధికార పార్టీలో గ్రూపు తగాదాలకు కారణమై, పరిస్థితిని మరింత ఉద్రిక్తంగా మార్చాయి. అధికార పార్టీ నేతల మధ్య విభేదాలతో మత్స్యకార గ్రామాల్లో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. సముద్రంలో చేపల వేటకి వాడే బల్లవల విషయంలో రెండు మత్స్యకార గ్రామాల మధ్య నెలకొన్న వివాదం ఇప్పుడు రాజకీయ రంగు పులుముకుంది. దీంతో చీరాల అధికార పార్టీలో పాలిటిక్స్ మరింత హీట్ ఎక్కాయిఎంపీ మోపిదేవి గాయపడిన మత్స్యకారులను పరామర్శించడంతో పాటూ రెండు గ్రామాల మత్స్యకారులతో చర్చలు జరిపే ప్రయత్నం చేశారు. అయితే, ఎంపి మోపిదేవి చీరాల రావడంతో ఎమ్మెల్యే కరణం బలరామ్, మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ తమ అనుచరులతో మోహరించారు. అటు కఠారివారిపాలెంలో మత్స్యకారులతో మాట్లాడి మోపిదేవి వెళ్తున్న సమయంలో కరణం బలరామ్ వర్గీయుడిపై ఆమంచి వర్గీయులు దాడి చేశారు. కఠారివారిపాలెంలో రెండు వర్గాలు కొట్లాటకి దిగాయి. మత్స్యకారులు కరణం, ఆమంచి వర్గాలుగా విడిపోయి ఒకరిపై మరొకరు దాడులకు తెగబడ్డారు. మత్స్యకారుల సమస్య కాస్తా.. కరణం, ఆమంచి వర్గీయుల సమస్యగా మారింది. ఇప్పటికే ఉప్పునిప్పుగా ఉన్న కరణం, ఆమంచి మధ్య వాడరేవు, కఠారివారిపాలెం మత్స్యకారుల వివాదం వచ్చి చేరింది. దీంతో చీరాల సముద్ర తీర ప్రాంతంలో ఎప్పుడు ఎవరిపై దాడులు జరుగుతాయోనన్న టెన్షన్ నెలకొంది. నిజానికి ఇరు గ్రామాల మధ్య గత మూడేళ్లుగా ఈ వివాదం కొనసాగుతోంది. ఈ క్రమంలో పరస్పరం ఘర్షణలు జరుగుతున్నాయి. పడవలను, వలలను ఎత్తుకెళ్లిన సంఘటనలు కూడా చోటు చేసుకున్నాయి. సముద్ర జలాల్లో సినీ తరహాలో ఛేజింగులు కూడా జరిగాయి. నెల రెండవ తేదీన అధికారులు ఒంగోలులో ఇరుగ్రామాల మత్స్యకారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఆ సమావేశంలో కూడా మత్స్యకారుల మధ్య ఏకాభిప్రాయం కుదరలేదు. సముద్ర తీరంలో ఇరు గ్రామాల మత్స్యకారుల మధ్య అదే పరిస్థితి కొనసాగింది. ఆ తర్వాత జరిగిన పరస్పర దాడులు, నిరసనలు చివరికి అధికార పార్టీలో గ్రూపు తగాదాలకు కారణమై, పరిస్థితిని మరింత ఉద్రిక్తంగా మార్చాయి.

# బీజేపీ యూ టర్న్ వెనుక...

**విజయవాడ, డిసెంబర్ 16, (ప్రజాపాలన) :** అమరావతిని రాజధానిగా కొనసాగించాలని ఏడాదిగా ఉద్యమం జరుగుతోంది. ఈ విషయంలో కేంద్రం బాధ్యత లేదని.. పార్టీ విధానం మాత్రం వేరు అని బీజేపీ నేతలు కుండబద్దలు కొట్టారు. దీనిపై పార్టీ ముఖ్యనేతల మధ్య పెద్దచీలికే వచ్చింది. ఒకరి మాట లు ఒకరు ఖండిస్తూ ప్రకటనలు కూడా ఇచ్చుకున్నారు. అమరావతి పై పార్టీ లైన్ మీరారంటూ కొంద రిని సస్పెండ్ చేశారు ఏపీ బీజేపీ చీఫ్ సోము వీర్రాజు. కేంద్రానికి సంబంధం లేదన్న కామెంట్స్‌తో అమరావతికి దూరమైన కమలనాథులు మళ్లీ ఎందుకు అటు అడుగులు వేస్తున్నారు. ఏపీ బీజేపీ చీఫ్ సోము వీర్రాజు సడన్ గా లైన్ ఎందుకు మార్చారు.. బీజేపీ మళ్లీ రాజధాని అంశంపై మాట్లాడటం మొదలుపెట్టింది. 64 వేల ప్లాట్స్ సిద్ధం చేయాలనే డిమాండ్‌తో రెండు వారాల క్రితం కొందరు అమరావతి రైతులను పిలిచి విజయవాడలో మీటింగ్ పెట్టారు వీర్రాజు. లేటెస్ట్‌గా అమరావతి వెళ్లి రైతుల ఆందోళనకు మద్దతు తెలిపారు. ఏడాదిపాటు సాగుతున్న ఉద్యమంపై ప్రశంసల జల్లు కురిపించారు. ప్రభుత్వం మాటతప్పింది అని వైసీపీని ప్రశ్నించారు వీర్రాజు. రైతులకు అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. దీంతో ఈ కార్యక్రమం రాజకీయ చర్చకు దారి తీసింది. రాజధాని విషయంలో బీజేపీ తన లైన్ మార్చుకుంది అన్న చర్చ మొదలైంది. రాజధానిలో మహిళా రైతులపై బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి అప్పట్లో చేసిన కామెంట్స్ దూమారం రేపాయి. ఖరీదైన చీరలు కట్టుకున్న మహిళల ఉద్యమం అంటూ విష్ణువర్ధన్ రెడ్డి గతంలో అనడంతో ఇంటా బయటా అభ్యంతరాలు వచ్చాయి. జనసేన కూడా తప్పు పట్టింది. ఇప్పుడు ఏకంగా వీర్రాజే అమరావతి రైతుల దగ్గరకు వెళ్లారు. ఏపీ బీజేపీ అధ్యక్షుడుగా కన్నా లక్ష్మీనారాయణ ఉన్న సమయంలో రాజధాని విషయంలో దూకుడుగా ఉండేవారు. వీర్రాజు వచ్చిన తర్వాత లైన్ మారింది. అలాంటిది రాజధాని నిరసనల్లో స్వయంగా వీర్రాజే పాల్గొనడం పెద్ద చర్చకే కారణం అవుతోంది. ఈ విషయంలో అధిష్ఠానం నుంచి సూచనలు వచ్చినట్టుగా పార్టీలో చర్చ జరుగుతోందట. కొందరు జాతీయ పార్టీ నాయకుల చెప్పడం వల్లే మీటింగ్ పెట్టారని అనుకుంటున్నారు. అలాగే జనసేనాని పవన్ కల్యాణ్ ఢిల్లీ పర్యటన కూడా ఏపీ బీజేపీ చీఫ్ సోము వీర్రాజు అమరావతి పర్యటనకు ఒక కారణంగా చెబుతున్నారు. రాజధాని విషయమై బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సహా ఇతర పార్టీ పెద్దలకు గట్టిగానే చెప్పారట పవన్. ఆ తర్వాత వచ్చిన మార్పుల వల్లే వీర్రాజు అడుగులు అటు పడ్డాయట. బీజేపీ భిన్నమైన లైన్‌తో ఉంటే నష్టం జరుగుతుందని ఢిల్లీ పెద్దలకు చెప్పారట పవన్. ఇక అందుకే కమలనాథులు పాత స్లోగన్‌ను మళ్లీ కొత్తగా వినిపిస్తున్నారని చెవులు కొరుక్కుంటున్నారు. మరి.. ఇదే మాటపై ఉంటరో.. మళ్లీ నాలుక మడతపెడతారో చూడాలి

# శ్రీకాకుళం వైసీపీలో విభేదాలు

**శ్రీకాకుళం, డిసెంబర్ 16, (ప్రజాపాలన) :** నిన్న మొన్నటి వరకు పదవులు దక్కక నేతల మధ్య దూరం పెరగడం అనేది కామన్.. ఇక శ్రీకాకుళం జిల్లా వైసీపీలో అధికార పార్టీ నాయకులకు సంబం ధించి ఎప్పుడూ ఏదో ఒక అంశం పై వాడీవేడీ చర్చ జరుగుతూనే ఉంటుంది.వైసీపీ నేతల వివాదాల్లోకి ఇప్పుడు జిల్లా వైసీపీ ఆఫీస్ కూడా చేరిపోయింది. సిక్కోలు జిల్లా వైసీపీలో అందరూ ముఖ్యనేతలే. కానీ.. ఏం లాభం ఆఫీస్ ఖర్చుల కొచ్చేసరికి జేబులు తడుముకొంటు న్నారు. నిన్న మొన్నటి వరకు ఆ ఖర్చులు భరించిన నేత ఇప్పుడు చేతులు ఎత్తేశారు. దాంతో పార్టీ ఆఫీస్ మరోచోటుకు మార్చక తప్పలేదు. ఈ అంశంపై చర్చే కాదు.. రచ్చ కూడా జరుగుతోంది. జిల్లాలో వైసీపీకి మొదటి నుంచి ధర్మాన కుటుంబం అండగా ఉంటోంది. శ్రీకాకుళం న్యూ కాలనీలో మొదట జిల్లా పార్టీ ఆఫీస్ ఏర్పాటు చేశారు. ఆ సమయంలో పార్టీ ఆఫీస్ బాధ్యతలు కృష్ణదాసే చూసుకునే వారు. మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు 2013లో వైసీపీలో చేరిన తర్వాత దూకుడు పెరిగింది. పార్టీ ఆఫీసును టౌన్‌హాల్‌కు షిఫ్ట్ చేశారు ప్రసాదరావు. అన్నిరకాలుగా అనువైన ప్రాంతం కావడంతో ఇక్కడ ఎంత పెద్ద సమావేశం పెట్టుకున్నా ఇబ్బంది ఉండది కాదు. పార్టీ నేతలు రెడ్డిశాంతి, తమ్మినేని సీతారాం, కిల్లి కృపారాణి జిల్లా అధ్యక్షులుగా ఉన్నప్పటికీ .. ప్రసాదరావే ఖర్చు లు.. అద్దెను భరిస్తూ వచ్చారట. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత టౌన్ హాల్‌లో అద్దెగొడవ లు మొదలయ్యాయి. ప్రసాదరావు కు తప్పకుండా మంత్రి పదవి వస్తుందని భావించారు. కానీ ఆయన అన్న కృష్ణదాస్‌ను కేబినెట్‌లోకి తీసుకున్నారు. తమ్మినేనిని స్పీకర్‌ను.. అప్పలరాజును మం త్రిని చేశారు. మంత్రి పదవి దక్కక ఒకింత అసంతృప్తితో ఉన్న ధర్మాన ప్రసాదరావు పార్టీ ఆఫీస్ నిర్వహణ భారం మోయలేనని చెప్పేశారట. జిల్లానుంచి స్పీకర్, ఇద్దరు మంత్రులు ఉన్నా.. ఖర్చులు విషయా నికి వచ్చేసరికి వారంతా జేబులు తడుముకొంటు న్నారట. అద్దె బకాయిలు భారీగా పేరుకుపోవడంతో ప్రసాదరావు కొంత మొత్తం చెల్లించినా.. ఇక తన వల్ల కాదని పక్కకు తప్పుకొన్నారు. ఇటు ప్రసాద రావు పట్టించుకోక.. అటు మిగిలిన నేతలు చేతులు ఎత్తేయడంతో టౌన్‌హాల్ భవనాన్ని ఖాళీ చేయాలని కోరారట ఆ బిల్డింగ్ యజమాని. దీంతో పార్టీ కార్యాలయం బాధ్య తలు మరోసారి భుజానికెత్తుకున్న డిప్యూటీ సీఎం కృష్ణదాస్.. సూర్య మహల్ జంక్షన్‌లోని ఓ భవనాన్ని పార్టీ ఆఫీ సుగా తీసుకున్నారు. ఈ మార్పులు.. చేర్పులే వైసీపీ నేతలు, శ్రేణుల్లో చర్చగా మారాయి. వైసీపీ ఏర్పాటైన నాటి నుంచి జిల్లాలో మూడుచోట్లకు పార్టీ ఆఫీస్ మార్చాల్సి రావడంపై చెవులు కొరుక్కుంటున్నారు. పార్టీ అధికారంలో ఉన్నా.. ఈ అద్దెల గోల ఏంటి జిల్లాలో టీడీపీకి సొంత భవనంలో ఆఫీసు ఉంది. అధికారంలో ఉన్నా సొంత భవనం ఏర్పాటు చేసుకోలేరా అని ప్రశ్నలు వేస్తున్నారట.

## ఇంకా మూడేళ్లు...ఎలా తమ్ముళ్లలో అంతర్మథనం

**గుంటూరు, డిసెంబర్ 16, (ప్రజాపాలన) :** టీడీపీ అధినేత చంద్రబాబు కు ఏం చేయాలో పాలుపోవడం లేదు. పదిహేను నెలల నుంచి టీడీపీ నేతలు ఆర్థికంగా తీవ్ర నష్టపోయారు. అనేక మంది నేతలు కేసుల్లో ఇరుక్కుంటున్నారు. పదిహేను నెలల్లోనే చంద్రబాబుకు చుక్కలు కన్పిస్తున్నాయి. పార్టీ నేతలు కూడా భయపడి బయటకు రావడం లేదు. తాను పదవులు ఇచ్చి జనంలోకి వెళ్లమని చెప్పినా ఎవరూ ముందుకు రావడం లేదు. ఇది చంద్రబాబుకు పెద్ద సమస్యగా మారింది. చంద్రబాబు 70 ఏళ్లు దాటడంతో ప్రజల్లోకి రాలేకపోతున్నారు. మరోవైపు టీడీపీ నేతలను వరస పెట్టి టార్గెట్ చేస్తున్నారు. అచ్చెన్నాయుడు నుంచి జేసీ దివాకర్ రెడ్డి కుటుంబం వరకూ ఎవరినీ వైసీపీ వదిలిపెట్టడం లేదు. దీంతో చంద్రబాబు అనేక కార్యక్రమాలకు పిలుపునిచ్చినా జిల్లాకు ఒకరిద్దరు తప్పించి ఎవరూ బయటకు రావడం లేదు. ఒకరకంగా విశాఖకు చెందిన నేతలే కొంత యాక్టివ్ గా ఉన్నారు. ఇక అసెంబ్లీ సమావేశాల్లోనూ తనకు అండగా నిలబడే వారు పెద్దగా లేరు. పేరుకు 18 మంది ఎమ్మెల్యేలు ఉన్నా నలుగురైదుగురు మినహా ఎవరూ ముందుకు రావడం లేదు. అందుకే చంద్రబాబు లో ఫ్రస్టేషన్ పీక్స్ లోకి వెళుతుందంటున్నారు. జగన్ ను నేరగాడుగా తరచూ మాట్లాడుతున్నారు. ఫేక్ సీఎం అని జగన్ కు కొత్త బిరుదు ఇచ్చారు. ఎన్నికల ముందు కూడా జగన్ పై ఎన్ని ఆరోపణలు చేసినా ప్రజలు పెద్దగా పట్టించుకోకపోవడాన్ని కూడాచంద్రబాబు గుర్తించడం లేదు.


మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)

జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ

బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి
Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678.
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E-mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

# ప్రజాపాలన

## సంపాదకీయం

బుధవారం 16, డిసెంబరు 2020

# ప్రజల మద్దతు పొందిన ఉద్యమం

ఈ చట్టాలను రద్దు చేయాలన్న రైతుల ప్రధాన డిమాండ్‌ను ఒప్పుకునేందుకు ప్రభుత్వం తిరస్కరిస్తోంది. చట్టాలను, హెచ్చరికలను లెక్కచేయని అహంభావమిది. భారతదేశం లోని శ్రామిక శక్తిలో సుమారు 50 శాతం వ్యవసాయం మీద ఆధారపడుతుంది. మూడింట, రెండొంతుల జనాభా (70 శాతం గ్రామీణ ప్రజలు) ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వ్యవసాయ ఆదాయాలపై ఆధారపడుతుంది. నిరసన చేస్తున్న రైతుల దృఢ నిశ్చయం, విశాల ప్రాతిపదికన వారికి లభిస్తున్న ప్రజల మద్దతు... ఈ సారి ఈ రైతు ఉద్యమం చాలా భిన్నమైనదని చెప్తున్నాయి.

రెండు వారాల క్రితం 20 లక్షలకు పైగా రైతులు ప్రారంభించిన భారీ ముట్టడిలో మన దేశ రాజధాని ఉంది. రైతు కుటుంబాలకు చెందిన యువకులు, వృద్ధులు, మహిళలతో పాటు, పిల్లలు కూడా ఎముకలు కొరికే చలిలో ఢిల్లీలో ఆరుబయట రోడ్లపై మకాం వేశారు. కోవిడ్ మహమ్మారిని కూడా లెక్క చేయకుండా తమ వారినందరినీ వదిలేసి, కొన్ని నెలలకు సరిపడా ఆహార పదార్థాలను వెంట తీసుకొని, సుదీర్ఘ కాలంపాటు ప్రయాణం చేసి వచ్చారు.

ఢిల్లీకి పొరుగున వున్న పంజాబ్, హర్యానా రాష్ట్రాలకు చెందిన కొన్ని వేల మంది రైతులు....తమ కష్టాలను, బాధలను ప్రజలకు తెలియజేయాలని తమ వాహనాలపై దేశ రాజధాని వైపు వచ్చినప్పుడు ఈ ఉద్యమం ప్రారంభమైంది. ఇతర రాష్ట్రాల నుంచి కూడా రైతులు పెద్ద సంఖ్యలో తరలి రావడంతో, తరువాత ఈ నిరసనలు మరింతగా వెల్లువెత్తుతున్నాయి. ఈ ఐక్యత చెదిరిపోతున్న ఛాయలు ఏ కోశానా కనిపించడం లేదు. నిరసనకారుల డిమాండ్లకు, డిసెంబర్ 8న "భారత్ బంద్"కు రైతులిచ్చిన పిలుపుకు దేశ వ్యాప్తంగా 500 పైగా రైతు సంఘాలు మద్దతు పలికాయి. ఈ పిలుపుకు కార్మిక సంఘాలు, వివిధ ప్రతిపక్ష పార్టీల నుండి కూడా పెద్ద ఎత్తున మద్దతు లభించింది.

ఒకవైపు కరోనా మహమ్మారి విస్తృతంగా వ్యాప్తి చెందుతోంది. మరో వైపు రైతులతో, భారత రాజ్యాంగం ప్రకారం వ్యవసాయానికి బాధ్యత వహించాల్సిన రాష్ట్ర ప్రభుత్వాలతో ఎటువంటి సంప్రదింపులు జరుపకుండానే కేంద్రం మూడు కొత్త వ్యవసాయ చట్టాలను హడావుడిగా ఆమోదింపచేసుకుంది. దాంతో ఈ అత్యవసర నిరసనల వెల్లువ ప్రారంభమైంది.

పైకి చూడడానికి ఈ చట్టాలు, నిరపాయకరంగా లేదా రైతులకు లాభసాటిగా కూడా కనిపిస్తాయి. అవి వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు, అమ్మకాలపై ఉన్న పరిమితులను సడలిస్తూ, నిత్యావసరాల సరుకుల చట్టం-1955 కింద నిల్వ చేసుకోడానికి ఉన్న అవరోధాలను తొలగిస్తాయి. అంతేగాక, రాతపూర్వక ఒప్పందాలపై ఆధారపడి ఒప్పంద వ్యవసాయానికి అనుమతిస్తాయి.

రైతులు ఈ కొత్త చట్టాలను చూసే దృష్టి చాలా భిన్నంగా ఉంది. ఈ 'ఆధునిక' చట్టాలు, రాజకీయంగా మంచి సంబంధాలు కలిగి ఉన్న వ్యాపార దిగ్గజాల నాయకత్వంలో, భారతదేశ వ్యవసాయంలో దోచుకుతినే కార్పొరేట్ వ్యాపారీకరణకు మార్గం సుగమం చేస్తాయని వారు భయపడుతున్నారు. రైతులను దెబ్బ తీసే వ్యవసాయ ఉత్పత్తుల లావాదేవీలు, ఒప్పంద వ్యవసాయం, ఉత్పత్తులను నిల్వ చేసే పరిమితులపై ఈ చట్టాలు సమర్థవంతంగా నియంత్రణను ఎత్తివేస్తాయని కొందరు వాదిస్తున్నారు. వీటి వల్ల తాము ఘోరంగా దెబ్బతింటామని సన్న, చిన్నకారు రైతులు భయపడుతున్నారు.

బహుశా ఇవి అనేక మంది రైతులకు అంగీకారం కాని ప్రభుత్వ యొక్క చివరి చర్యలు అయి ఉంటాయి. రైతుల జీవనోపాధికి ముప్పు వాటిల్లుతుండడం వలన వారి నిరసనలు మరింత ఉధృతం అయ్యాయి. 2014లో ప్రధాని నరేంద్ర మోడీ అధికారం లోకి రావడానికి ముందే నిజ, వ్యవసాయ ఆదాయాలు నిరంతరం క్షీణిస్తూ ఉండేవి. వాస్తవానికి, రైతుల వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధరను (వ్యవసాయానికి అయిన మొత్తం ఖర్చుకు 50 శాతం అదనంగా కలిపి ఇవ్వడం) కల్పించడం ద్వారా ఐదేళ్ళలో వారి ఆదాయాలు రెట్టింపు చేస్తానని వాగ్దానం చేసిన తర్వాత మోడీ మొదటిసారి ఎన్నికల్లో విజయం సాధించడంలో రైతులు చాలా కీలకమైన పాత్రను పోషించారు.

కానీ ఆ వాగ్దానాన్ని నిలబెట్టుకోవడంలో మోడీ విఫలం అయ్యారు. అంతే కాకుండా రైతులు అంతకు ముందున్న ప్రభుత్వం కల్పించిన ధర కంటే (తమ ఉత్పత్తులకు అయ్యే ఖర్చు కంటే కూడా) తక్కువ ధరను ప్రస్తుత ప్రభుత్వంలో పొందారు. వ్యవసాయ రంగానికి మోడీ చేసిన ఇతర అనేక వాగ్దానాల డొల్లతనం కూడా బయటపడడంతో ఆయన పాలన పట్ల రైతులు విశ్వాసాన్ని కోల్పోయారు.

ఇటీవల కాలంలో, భారతదేశ ఆర్థిక వ్యవస్థలో డిమాండ్ పతనం కావడం వలన వ్యవసాయ ఉత్పత్తుల ధరలు బాగా తగ్గి పోయాయి. 2016 నవంబర్‌లో పెద్ద నోట్ల రద్దు నిర్ణయం, ఆ తరువాత అనాలోచితంగా జరిగిన జాతీయ వస్తుసేవల పన్ను (జిఎస్‌టి) లాంటి తప్పుడు నిర్ణయాలు...అసంఘటిత రంగానికి చెందిన ఆర్థిక కార్యకలాపాలు నాశనం కావడానికి, ప్రజల జీవనోపాధికి హాని కలిగించడానికి దోహదం చేశాయి. ఉపాధిని, డిమాండ్‌ను పునరుద్ధరించడానికి ప్రభుత్వం ఎటువంటి ఆర్థిక విధానాన్ని అనుసరించక పోవడం వలన ఆదాయాలు, వినియోగం రెండూ క్షీణించి, వ్యవసాయ ఉత్పత్తుల ధరలు బాగా తగ్గిపోయాయి. ఆ తర్వాత కరోనా మహమ్మారి ప్రభావం వల్ల...రైతులు వ్యవసాయ ఉత్పత్తులను పెంచుకోవడం, మార్కెట్‌కు వాటిని తీసుకుని పోవడం కష్టతరంగా తయారైంది. పైగా, వ్యవసాయ ఉత్పత్తుల ధరలు 2019లో ధరల స్థాయి కంటే తక్కువ స్థాయిలోనే వుండిపోయాయి.

ఈ కొత్త చట్టాలతో ప్రజా ఆహార సేకరణ వ్యవస్థకు మూడుతుందేమోనని రైతులు సందేహిస్తున్నారు. కొన్ని లోపాలు వున్నప్పటికీ, ఆ వ్యవస్థ రైతులకు కొన్ని ప్రాథమిక రక్షణ చర్యలను సమకూర్చుతుంది. నియంత్రించబడిన మార్కెట్ యార్డుల గుత్తాధిపత్యాన్ని నిలిపి వేసిన బీహార్ లాంటి రాష్ట్రాల్లో పంటల ధరలు ఎంఎస్‌పి (కనీస మద్దతు ధర) కంటే బాగా తక్కువకు పడిపోయాయి.

కొత్త చట్టాల లోని ఒక చట్టం, కమీషన్ ఏజెంట్ల లాంటి 'మధ్య దళారుల' ప్రమేయం లేకుండా చేస్తుంది. కానీ రైతులు అలాంటి వారితో ఏర్పరచుకునే సంబంధాలు (కొనుగోలు చేసే సమయంలో "క్వాలిటీ కంట్రోల్" లాంటి వివిధ పద్ధతులను ఉపయోగించి వారికి చెల్లించవలసిన మొత్తాన్ని చెల్లించకుండా ఉండే ముక్కూమొహం తెలియని కార్పొరేట్ కంపెనీల ప్రతినిధుల కంటే కూడా) అవసరమైనప్పుడు కొన్ని రాయితీలను, సౌకర్యాలను పొందడానికి వీలు కల్పిస్తాయి.

పర్యావరణ అవరోధాలు, ప్రతికూల వాతావరణ మార్పుల ప్రభావం, కలుషిత నీరు, నీటి కొరత, రసాయనిక ఎరువులపై ఆధారపడి చేసే వ్యవసాయం వలన కలిగే భూసార క్షీణత గురించి రైతులు ఆందోళన చెందుతున్నారనడం లో ఏ మాత్రం సందేహం లేదు. మోడీ ప్రభుత్వ విధానాలు ఈ సమస్యలను మరింత జటిలం చేస్తాయని వారు భయపడు తున్నారు.

ఇప్పటివరకు, ప్రజాస్వామ్యయుతంగా చేస్తున్న నిరసనలను పట్టించుకోకుండా కేంద్ర ప్రభుత్వం కాలయాపన చేసింది. ప్రభుత్వం ఇప్పుడు ఆగ్రహంగా ఉన్న రైతులతో మాట్లాడాలనుకుంది. మొదట ప్రభుత్వం నిరసన కార్యక్రమాలను పట్టించుకోలేదు. తరువాత రైతులు ప్రమాదకరమైన వ్యతిరేక శక్తుల మార్గదర్శకత్వంలో తప్పుదోవ పడుతున్నారని పేర్కొంది. ఆ తర్వాత సిక్కు రైతులు 'జాతి వ్యతిరేకులు' కాబట్టి, వారు 'తీవ్రవాదులు' అని అర్థం వచ్చే విధంగా పేర్కొంటూ, శాంతియుతంగా జరుగుతున్న నిరసనలను అనాగరికంగా అణిచివేసేందుకు ప్రయత్నించింది. ప్రభుత్వానుకూల ప్రధాన ప్రసార మాధ్యమాలు, సామాజిక మాధ్యమాలు గత ఆరు సంవత్సరాలుగా భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్న వారిపై దూకుడుగా దాడి చేసినట్లే, అవి రైతుల డిమాండ్లను కూడా బలహీనపరచి, వారిని అప్రతిష్ట పాలు చేసే ప్రయత్నం చేస్తున్నాయి.

ఈ చట్టాలను రద్దు చేయాలన్న రైతుల ప్రధాన డిమాండ్‌ను ఒప్పుకునేందుకు ప్రభుత్వం తిరస్కరిస్తోంది. ఇప్పటికే కొంతమంది నిరసనకారులు చలిలో చనిపోయారు కాబట్టి, బహిరంగ నిరసనలు నెమ్మదిగా బలహీనపడి నిరుత్సాహంగా ముగుస్తుందని ప్రభుత్వం భావిస్తున్నట్టు కనిపిస్తోంది.

కానీ చట్టాలను, హెచ్చరికలను లెక్కచేయని అహంభావమిది. భారతదేశం లోని శ్రామిక శక్తిలో సుమారు 50 శాతం వ్యవసాయం మీద ఆధారపడుతుంది. మూడింట, రెండొంతుల జనాభా (70 శాతం గ్రామీణ ప్రజలు) ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వ్యవసాయ ఆదాయాలపై ఆధారపడుతుంది. నిరసన చేస్తున్న రైతుల దృఢ నిశ్చయం, విశాల ప్రాతిపదికన వారికి లభిస్తున్న ప్రజల మద్దతు...ఈ సారి ఈ రైతు ఉద్యమం చాలా భిన్నమైనదని చెప్తున్నాయి.

## పారా హుషార్! పారా హుషార్!!



పచ్చటి పొలాల్ని
తొలిచేందుకు వేరు పురుగు వస్తున్నది
మన మట్టినీ, గాలినీ,
ప్యాకెట్లలో కట్టి మనకే అమ్మేందుకు
కార్పొరేట్ కుట్ర షాపులు తెరిచింది
ఇప్పుడు అంతా ఆన్‌లైన్
మన కళ్ళు కనాల్సిన కలల్ని
వాళ్ళే డిజైన్ చేస్తారు
మన కాళ్ళ నడక కూడా
వాళ్ళే నిర్దేశిస్తారు
పారా హుషార్! పారా హుషార్!!
పార్లమెంటు భవనం పాతబడింది
కొత్తదానికి శిలాన్యాసం జరిగింది
కొత్తది కట్టే వరకు అంటిలాలో
రెండు ఫ్లోర్‌లు అద్దెకు తీసుకోవచ్చు
ఇప్పుడు దేశం అంటే
మూడు శిలాన్యాసాలు
ఆరు మతకల్లోలాలే కదా
కోర్టు చెవిలో ఎన్ఐఏ తీర్పులు
మనుషుల్ని ఏరేసే
పౌరసత్వ చట్టాలు
మాట వినని వాళ్లకి భీమా కోరెగావ్
ఇంకా చాలకపోతే లవ్ జిహాద్
అదేం మాయ రోగమో కానీ
రాజ్యాంగంలోని రిపబ్లిక్ పదం
రిలయన్సులా కనిపిస్తున్నది
ప్రియంబుల్‌లో
ది పీపుల్‌కు బదులు
ది అంబానీస్ అండ్ అదానీస్ ఆఫ్
ఇండియా
అని చదవాలని అనిపిస్తున్నది
లైన్ ఆఫ్ కంట్రోల్
హిమాలయాల నుండి
ఇప్పుడు ఢిల్లీ సరిహద్దుకి జరిగింది
దేశమే కదిలి సింఘు బార్డర్‌గా మారింది
భగత్ సింగ్, గోల్వాల్కర్ మధ్య
యుద్ధం మొదలైంది
హిట్లర్లూ, హిమ్లర్లూ
గ్యాస్ ఛాంబర్లను సిద్ధం చేస్తున్నారు
ప్రజలు మన్‌కీ బాద్ విన్పిస్తున్నారు
మత విభజన రేఖలు
మట్టి మనుషుల్ని మాయ చేయలేవు
వాళ్లకు బిస్మిల్, అశ్ఫాకుల్లా తోడున్నారు
ఇప్పుడు వీస్తున్న గాలిలో
భగత్ సింగ్ ఆశయం ఉంది
ఢిల్లీ దూర్ నహీ హై యారో!
నినాదం ఉంది
గెలుపు ఎంత దూరమైనా
కశ్మీరం నుండి కన్యాకుమారి వరకు
కాఫిలా ఫార్మేషన్లో ఉంది
పారా హుషార్! పారా హుషార్!!

# ఉపాధ్యాయ బదిలీల ప్రహసనం

వెనుకబడిన మండలాల పాఠశాలలకు కచ్చితంగా న్యాయం జరగాలి. దీనికి 5 శాతం నుండి 10 శాతం ఖాళీలు కాకుండా 50 శాతం బ్లాక్ చేయడం వలన లాంగ్‌స్టాండింగ్ ఉపాధ్యాయులు నష్టపోతున్నారు. బదిలీలు పూర్తయిన తరువాత తమకు కావలసిన వారిని 'ప్రభుత్వం అక్రమ బదిలీలు' చేయడానికే 50 శాతం ఖాళీలు 'బ్లాక్' చేస్తున్నారని ఉపాధ్యాయ సంఘాలు ఆరోపిస్తున్నాయి. 'లాంగ్ స్టాండింగ్' వేకెన్సీలను మినహాయించి, మిగిలిన ఖాళీలలో 5 నుండి 10 శాతం మాత్రమే 'బ్లాక్' చేయలని ఫ్యాప్టో సంఘాలు కోరుతున్నాయి.

ఆంధ్రప్రదేశ్‌లో పాఠశాల విద్యలో ముఖ్యంగా ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలల్లో 1,80,000 మంది ఉపాధ్యాయులు పని చేస్తున్నారు. ప్రస్తుతం వీరి బదిలీల ప్రక్రియ ప్రహసనంగా మారింది. బదిలీల పట్ల, ఉపాధ్యాయుల పట్ల, ఉపాధ్యాయ సంఘాల పట్ల ప్రభుత్వ వైఖరి, ముఖ్యంగా విద్యా శాఖ అధికారుల వైఖరి నిరంకుశంగా ఉన్నది. ప్రతి సంవత్సరం మే నెలలో బదిలీలు జరిగితే సమస్యలు తక్కువగా ఉంటాయి. కాని ఆంధ్రప్రదేశ్‌లో గత బదిలీలు 2017లో జరిగాయి. నూతన ప్రభుత్వం 2019లో ఏర్పడిన తరువాత బదిలీలు జరుగుతాయని భావిస్తే, ఇప్పటిదాకా సాగదీశారు. ప్రస్తుతం ఈ బదిలీలను ప్రభుత్వం వెబ్ కౌన్సిలింగ్‌లోనే తప్పనిసరిగా నిర్వహిస్తామని, ఖాళీలను పెద్ద సంఖ్యలో 'బ్లాక్' చేస్తామని విద్యామంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ప్రకటించటంతో ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు. ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య 'ఫ్యాప్టో' ఇప్పటికే ఆందోళను చేపట్టి 13 జిల్లాల విద్యాశాఖాధికారుల కార్యాలయాల వద్ద పికెటింగ్ నిర్వహించి, కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించింది. వేలాది మంది ఉపాధ్యాయులు ఆందోళనలో పాల్గొన్నారు. 16వ తేదీ బుధవారం ఫ్యాప్టో 'చలో సెక్రటేరియట్' పిలుపు ఇచ్చింది. అయినా ప్రభుత్వంలో ఈ అంశాల పట్ల చలనం లేదు.

### అధికారుల నిరంకుశ వైఖరి

ప్రస్తుత పాఠశాల విద్య ముఖ్య కార్యదర్శి, కమిషనర్ ఇరువురూ ఉపాధ్యాయ సంఘాల పట్ల నిరంకుశ, వ్యతిరేక ధోరణితో వ్యవహరిస్తున్నారు. బదిలీల ప్రక్రియ ప్రారంభానికి ముందే ఉపాధ్యాయ సంఘాల అభిప్రాయాలు తెలుసుకోలేదు. ఇరువురూ ఉపాధ్యాయ సంఘాలతో చర్చించటానికి ఇష్టపడటం లేదు. ఉపాధ్యాయ సంఘాలు ఏర్పాటు చేసుకోవడం ప్రాథమిక హక్కు అని, రాజ్యాంగం లోని 19వ నిబంధన సంఘాలు ఏర్పాటు చేసుకునే హక్కు కల్పించిందని వారు గుర్తించాలి. ఆంధ్రప్రదేశ్‌లో యుటిఎఫ్, ఎపిటిఎఫ్, ఎస్‌టియు వంటి సంఘాలకు సుదీర్ఘమైన, పోరాట ఉద్యమ చరిత్ర ఉన్నది. గతంలో అనేక మంది అధికారులు సంఘాలను గౌరవిస్తూ, వాటితో చర్చిస్తూ సమస్యలను పరిష్కరిం చిన సందర్భాలు ఉన్నాయి. ప్రస్తుత అధికారుల ధోరణి వలనే బదిలీల అంశాలపై చర్చ జరగక ప్రస్తుత సమస్యలు ఏర్పడ్డాయి. మధ్యలో ఎమ్మెల్సీల చొరవతో విద్యామంత్రి జోక్యం చేసుకుని, సంఘాలతో చర్చించి 'స్టేషన్ పాయింట్లు' వంటి కొన్ని సమస్యలు పరి ష్కరించారు. కాని ప్రధానమైన వెబ్ కౌన్సిలింగ్ స్థానంలో మాన్యువల్ కౌన్సిలింగ్, ఖాళీలన్నీ చూపించటం వంటి సమస్యలు యథాతథంగా ఉన్నాయి. ఇటీవల ఆందోళనల సందర్భంగా ఫ్యాప్టో చైర్మన్ జి. నారయణ రెడ్డి, సెక్రటరీ జనరల్ ఎన్. నరహరి లకు చార్జ్ మెమోలు ఇవ్వటం, కర్నూలు, ప్రకాశం తదితర జిల్లాలలో ఉపాధ్యాయులపై కేసుల నమోదు...కక్ష సాధింపు చర్యలలో భాగమే. ఈరకమైన నిరంకుశ, అప్రజాస్వామిక ధోరణులు సరైనవి కావు.

### ప్రమాదంలో ప్రాథమిక పాఠశాలలు

రేషనలైజేషన్ ప్రక్రియలో భాగంగా ప్రతి ప్రాథమిక పాఠశాలకు కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు వుండాలన్న నిర్ణయం హర్షణీయం. అయితే 40 మందికి, 60 మంది విద్యార్థులకు కూడా ఇద్దరే టీచర్లు, 81-90కి మధ్య విద్యార్థులున్న పాఠశాలలకు ముగ్గురు టీచర్లు ఉండాలనటం ప్రాథమిక పాశాలలను నిర్వీర్యం చేయడమే కాక, ఆ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందదు. 40కి పైన విద్యార్థులున్న పాఠశాలలకు ముగ్గురు ఉపాధ్యాయులు, 60కి పైన విద్యార్థులున్న చోట నలుగురు ఉపాధ్యాయులను, 80కి పైన విద్యార్థులున్న ప్రాథమిక పాఠశాలలకు ఇప్పుడున్న మాదిరిగానే ఐదుగురు ఉపాధ్యాయులను వుంచి, ప్రాథమిక పాఠశాలలను పరిరక్షించాలి. ప్రస్తుతం ఉన్న ఉపాధ్యాయుల సంఖ్య సరిపోని పక్షంలో, నూతన పోస్టులు మంజూరు చేసే, ప్రాథమిక పాఠశాలలను కాపాడాలి. కాని అధికారులు జాతీయ విద్యా హక్కు చట్టం పేరుతో, 1:30 అనే పేరుతో ప్రాథమిక పాఠశాలల మనుగడను దెబ్బ తీసే పనిలో ఉన్నారు.

### వెబ్ కౌన్సిలింగ్ వద్దు

ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలన్నీ ముక్త కంఠంతో వెబ్ కౌన్సిలింగ్ స్థానంలో మాన్యువల్ కౌన్సిలింగ్ కోరుతున్నాయి. విద్యామంత్రి వెబ్ కౌన్సిలింగ్ ద్వారానే బదిలీలు



జరుపుతామని, సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకోవాలని చెబుతున్నారు. వెబ్ కౌన్సిలింగ్‌లో ఎస్‌జిటి ఉపాధ్యాయులు 3 వేల నుండి 4 వేల ఆప్షన్లు ఇవ్వవలసిన పరిస్థితులున్నాయి. ఇది చాలా ఇబ్బందికరం. 8 సంవత్సరాలు నిండినవారు, రేషనలైజేషన్‌కు గురైనవారు తప్పనిసరిగా బదిలీ కావలసిన సందర్భంలో...2015 బదిలీలలో సుదూరంగా విసిరి వేయబడ్డారు. భార్యాభర్తల కేసుల్లో దగ్గరగా రావలసిన వారు దూరంగా వెళ్ళిపోయి అనేక ఇబ్బందులు పడ్డారు. ఇప్పుడు వెబ్ కౌన్సిలింగ్‌కు ఉపాధ్యాయులు అప్లికేషన్ పెడుతుంటే, సర్వర్ పని చేయక అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఉపాధ్యాయ సంఘాలు కనీసం ఎస్‌జిటి లకయినా మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించాలని కోరుతున్నాయి.

### ఖాళీలను 'బ్లాక్' చేయవద్దు

ఈ బదిలీలలో ప్రధానంగా 'ఖాళీలు బ్లాక్' చేయటం వలన ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సాధారణంగా గతంలో వెనుకబడిన ప్రాంతాల/మండలాల పాఠశాలలు నష్టపోకుండా ఉండటానికి 5 నుండి 10 శాతం 'ఖాళీలు బ్లాక్' చేసేవారు. కానీ ఇప్పుడు చాలా జిల్లాలలో 40 శాతం నుండి 50 శాతం 'ఖాళీలు బ్లాక్' చేశారు. దీనితో ఉపాధ్యాయులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. జిల్లాలో ఒకే కేడర్‌లో మంజూరైన పోస్టుల సంఖ్య కంటే, తక్కువ మంది పని చేస్తుంటే ఆ తేడా ఖాళీలను 'బ్లాక్' చేయడం జరుగుతుందని, ఆ విధంగా బ్లాక్ చేసేటప్పుడు అన్ని మండలాలలో 1,2, 3 కేటగిరీ లలో దామాషా ప్రకారం సదరు ఖాళీలను బ్లాక్ చేయడం జరుగుతుందని...ఆ విధంగా బ్లాక్ చేయని పక్షంలో ఉపాధ్యాయులు 1,2 మరియు మెరుగైన కేటగిరి-3 ఖాళీలు కోరుకుంటూ...మారుమూలల్లో ఉన్న కేటగిరి 3,4 ఖాళీలను కోరుకోవడంలేదని, ఆ మేరకు వెనుకబడిన మండలాలలో పాఠశాలలు, విద్యార్థులు నష్టపోతున్నారని ప్రభుత్వం వాదిస్తున్నది. వెనుకబడిన మండలాల పాఠశాలలకు కచ్చితంగా న్యాయం జరగాలి. దీనికి 5 శాతం నుండి 10 శాతం ఖాళీలు కాకుండా 50 శాతం బ్లాక్ చేయడం వలన లాంగ్‌స్టాండింగ్ ఉపాధ్యాయులు నష్టపోతున్నారు. బదిలీలు పూర్తయిన తరువాత తమకు కావలసిన వారిని 'ప్రభుత్వం అక్రమ బదిలీలు' చేయడానికే 50 శాతం ఖాళీలు 'బ్లాక్' చేస్తున్నారని ఉపాధ్యాయ సంఘాలు ఆరోపిస్తున్నాయి. గతంలో మారుమూల ప్రాంతం నుండి బదిలీ అయిన వారిని 'రిలీవర్' వచ్చిన తరువాత రిలీవ్ చేసేవారు. ఈ సారికూడా ఆ పద్ధతి అనుసరించవచ్చు. ప్రస్తుతం 'లాంగ్ స్టాండింగ్' వేకెన్సీలను మినహాయించి, మిగిలిన ఖాళీలలో 5 నుండి 10 శాతం మాత్రమే 'బ్లాక్' చేయలని ఫ్యాప్టో సంఘాలు కోరుతున్నాయి.

### 'చైల్డ్ ఇన్‌ఫో'లో నమోదు

విద్యార్థుల మీడియం (ఇంగ్లీషు, తెలుగు) పరిగణన లోకి తీసుకుని, 'చైల్డ్ ఇన్‌ఫో' లో నమోదుకు అవకాశం కల్పించి, ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తి ప్రకారం పోస్టులు కేటాయించాలి. అధికారులు చెప్పిన నవంబర్3 నాటికి వివిధ పాఠశాలల్లో చేరిన విద్యార్థుల సంఖ్య ఆధారంగా పోస్టులు నిర్ణయించాలి. కొన్ని పాఠశాలల్లో పిల్లలు చేరినప్పటికి, సాంకేతిక కారణాల వలన నవంబర్ 3 నాటికి నమోదు కాలేదు. వాటిని కూడా పరిగణన లోకి తీసుకోవాలి.

పైఅంశాలపై ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు. ఉద్యమాలు చేస్తున్నారు. ముఖ్యమంత్రి, విద్యామంత్రి చొరవ తీసుకుని, అధికారులతో, ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి, సమస్యలు పరిష్కరించాలి.

## సోషల్ మీడియా కారణంగా ఉద్రిక్త పరిస్థితులు



**చీరాల(ఒంగోలు) :** చీరాల నియోజకవర్గంలో సోషల్ మీడియా కారణంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొంటున్నాయి. వాడరేవు ఘర్షణల అనంతరం జరిగిన పరిణామాలను వక్రీకరిస్తూ ఒక వర్గం సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్న వీడియోల కారణంగా అగ్నికి ఆజ్యం పోసిన పరిస్థితి తయారవుతోంది. ముఖ్యంగా చీరాల మాజీ ఎమ్మెల్యే ,నియోజకవర్గ వైసిపి ఇంచార్జ్ ఆమంచి కృష్ణమోహన్ ని టార్గెట్ చేసుకొని ఈ తరహా ప్రచారం సాగుతుండటం ఇక్కడ విశేషం. పరిస్థితి ఎంతగా దిగజారిందంటే వాడరేవు లో ఘర్షణలు జరుగుతుండగానే ఆమంచి కృష్ణమోహన్ అక్కడికి చేరుకుని ఇరువర్గాలకు నచ్చజెప్పే సాహసోపేత ప్రయత్నం సాగించారు. ఈ సందర్భంగా గొడవలు ఆపే ఉద్దేశంతో ఆయన అటూ ఇటూ హడావుడిగా తిరుగుతున్న వీడియోలను ఇప్పుడు ఆయన వ్యతిరేకులు ఎడిట్ చేసి మత్స్యకారులు తరుము కొంటుంటే పారిపోతున్న ఆమంచి అన్నట్లుగా నిన్నటి నుంచి సోషల్ మీడియాలో హోరెత్తిస్తున్నారు. దీంతో సహజంగానే ఆమంచి వర్గీయులు ఆవేశానికి గురవుతున్నారు. అంతేగాక రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ చీరాల పర్యటన సందర్భంగా జరిగిన కొన్ని సంఘటనలను పూర్తిగా ఆమంచికి వ్యతిరేకంగా జరిగినట్లుగా కూడా చిత్రీకరించారు. ఇది పెను వివాదంగా మారే సూచనలు గోచరిస్తున్నాయి.

## అనంత భారత్ క్యాష్యూ ప్రొడక్ట్స్ వనసమారాధన



**వేటపాలెం (ఒంగోలు) :** కార్తీకమాసం తదుపరి మార్గశిరశుద్ధపాడ్యమి, ధనుర్మాసారంభం సందర్భంగా, వేటపాలెం అనంత భారత్ గ్యాస్ ప్రొడక్ట్స్ వారి ఆధ్వర్యంలో యాజమాన్య ప్రతినిధి ప్రత్తి వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో, వేటపాలెం మండలం పరిధిలోని రామన్నపేట పంచాయతీలో వేంచేసి ఉన్న, శ్రీ కనక నాగవరపమ్మ అమ్మవారి దేవస్థానం ప్రాంగణంలో,తమ జీడిపప్పు ఫ్యాక్టరీ కార్మికులతో కలిసి వన సమారాధన కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. యజమాని, కార్మికుడు అన్న భేదం లేకుండా,ఒకే కుటుంబ సభ్యులమాదిరిగా అనంతభారత్ క్యాష్యూప్రొడక్ట్స్ యజమాని,ఉద్యోగులు,కార్మికులు వన సమారాధన ఎంతో ఉల్లాసంగా,ఉత్సాహంగా జరుపుకోవడం ప్రశంసనీయం.

## ఉపాధ్యాయులు నిరసన ర్యాలీ

**కంచికచర్ల, డిసెంబర్ 16 (ప్రజాపాలన) :** ఉపాధ్యాయ బదిలీలను వెబ్ కౌన్సిలింగ్ ద్వారా కాకుండా మాన్యు వల్ ప్రకారం నిర్వహించాలని చలో సచివాలయం కా ర్యక్రమం చేపట్టిన ఫ్యాప్టో నాయకుల అక్రమ అరెస్టులకు నిరసనగా కంచికచర్లలో బుధవారం సాయంత్రం ఉపాధ్యాయ సంఘాల నాయకులు నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ తీరును ఖండించా రు. బ్లాక్ చేసిన ఉపాధ్యాయ పోస్టులను ఓపెన్ చేసి మాన్యువల్ ప్రకారం పాత పద్ధతిలో బదిలీలు చేయా లని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు కొండపనేని ఫణీంద్ర నాగేశ్వర రావు ఫ్యా ప్టో నాయకులు విక్టర్ నగేష్ బిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు

## కోవిడ్ నివారణపై కంచికచర్లలో అవగాహన ర్యాలీ




**కంచికచర్ల డిసెంబర్ 16(ప్రజాపాలన) :** కరోనా మహ మ్మారి నుండి ప్రాణాలు కాపాడుకోవడానికి తీసుకోవా ల్సిన జాగ్రత్తలపై కంచికచర్ల అగ్నిమాపక శాఖ సిబ్బం ది బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. అభి మాపక శాఖ ఆధ్వర్యంలో కంచికచర్ల అగ్నిమాపక శా ఖ అధికారి వై నాగేశ్వరరావు సిబ్బందితో కలిసి స్థాని క జుజ్జూరు రోడ్డు నుండి జాతీయ రహదారి పై అవ గాహన ర్యాలీ నిర్వహించారు. కరోనా నివారణకు ప్రతి ఒక్కరూ ఆరడుగుల భౌతిక దూరం పాటించడంతో పాటు తప్పనిసరిగా మాస్కు ధరించాలని వివరించా రు. స్థానిక బస్టాండ్ లో కరోనా నివారణకు తీసుకోవా ల్సిన చర్యలపై ప్రజలను కలుసుకుని వివరించారు. పలుచోట్ల కరోనా నివారణ సూచికల స్టిక్కర్లను అం టించారు








# విద్యార్థి దశ నుండే విద్యుత్ పొదుపు పాటించాలి

### -యన్. జి. ఓ ప్రెసిడెంట్ ఆర్. కె. దుర్గ పద్మజ

**నరసరావుపేట. ప్రజాపాలన :** జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల లో భాగంగా మూడవరోజు నరసరావుపేట పార్లమెంటు కేంద్రంలో స్థానిక రావిపాడు రోడ్డు లో గల ఆక్స్‌ఫర్డ్ హై స్కూల్ నందు విద్యార్థిని విద్యార్థుల కు ఇంధన పొదుపు పై అవగాహన కలిపించాము అని యన్. జి. ఓ ప్రెసిడెంట్ ఆర్. కె. దుర్గ పద్మజ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంధన పొదుపు పై విద్యార్థి దశ నుండే అవగాహన కలిగి తమ తమ తల్లిదండ్రులకు తెలియజేయాలి అని, ముఖ్యంగా బ్యూరో ఆఫ్ ఎనర్జీ సర్టిపై చేసిన,స్టార్ రేటింగ్ కలిగిన విద్యుత్ గృహోపకరణాలు, వాడాలి అని, పేర్కొన్నారు అనంతరం విద్యార్థులకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హైస్కూలు సెక్రటరీ కారస్పాండెంట్ రాజ రెడ్డి గారు మాట్లాడుతూ ఈరోజు మా స్కూల్లో జాతీయం ఇంధన పొదుపు అవగాహన కలిపించటం చాలా సంతోషం అని అన్నారు. ఈ కార్యక్రమంలో యన్. జి. ఓ సభ్యులు కోటేశ్వరరావు, సాంబశివరావు, బాషా లు పాల్గొన్నారు.

## కూరాడ గ్రామంలో భూ సర్వేపై అవగాహన సదస్సు



**గుడ్లవల్లేరు, ప్రజాపాలన :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతున్న 'వైయస్సార్ జగనన్న' శాశ్వత భూ హక్కు మరియు భూ రక్ష పథకంపై గుడ్లవల్లేరు మండల తహసిల్దార్ వి. ఆంజనేయులు ఈ రోజు కూరాడ గ్రామ రైతులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా తహసీల్దార్ ఆంజనేయులు మాట్లాడుతూ గత వంద సంవత్సరాల నుండి ఎటువంటి భూ రీ సర్వేలు జరగలేదని, కానీ ఇప్పుడు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మన రాష్ట్రంలో సర్వే ఆఫ్ ఇండియా జాతీయ సంస్థ వారి సహకారంతో ఆధునిక సాంకేతిక రీ సర్వే ను నిర్వహించబోతుందని, ఈ సర్వే ద్వారా రైతులకు స్థిరాస్తుల యజమానులకు శాశ్వత భూ హక్కు కార్డులు కల్పిస్తారని మరియు విశిష్ట గుర్తింపు సంఖ్య భూకమత పటం అందిస్తారని తెలిపారు. అలాగే ఈ భూ రీ సర్వే ద్వారా భావితరాలకు వివాదాలు లేని ఆస్తిని కల్పించవచ్చని, ఎవరూ సవాలు చేయలేని హక్కు పొందొచ్చని తెలిపారు. అలాగే ఈ భూ సర్వే నిమిత్తం వచ్చే సర్వే బృందాలకు రైతులందరూ సహకరించి మీకు సంబంధించిన హద్దులు మీరే చూపించాలని అలాగే వారికి కావలసిన దస్తావేజులను కూడా సమర్పించాలని ప్రభుత్వం ఉచితంగా నిర్వహించే ఈ భూ సర్వేను రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గుడ్లవల్లేరు మండల సర్వేయర్ రామకృష్ణ కూరాడ గ్రామ రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు కూరాడ గ్రామ పంచాయితీ కార్యదర్శి టి ఎల్ వి ఎస్ కిషోర్ గ్రేడ్ ఫైవ్ పంచాయతీ కార్యదర్శి షేక్ కరీముల్లా సచివాలయ సర్వేయర్ అజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు చట్ట భద్రత,సాధికారత హక్కులపై అవగాహనా ర్యాలి



**వేటపాలెం, ప్రజాపాలన:** స్థానిక మండల సిడిపిఓ కె ఉమాదేవి ఆధ్వర్యంలో బుధవారం మహిళలకు చట్ట భద్రత, సాధికారత అనే అంశాలపై ర్యాలీ జరిగింది. అనంతరం ఐసీడీఎస్ హల్ నందు నిర్వహించిన కార్యక్రమంలో కె ఉమాదేవి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని మహిళల, బాలికల పై జరుగుతున్న హేయమైన చర్యలు మళ్ళీ పునరావృ తం కాకుండా ప్రజా జీవనంలో మహిళలకు చట్ట భద్రత కల్పించే దిశగా ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న 10 రకాల అంశాల పై అవగాహన కల్పించేందుకు అందరం కలిసి కృషి చేయాలన్నారు. అంశాలపై మహిళ లకు బాలికలకు అవగాహన ఇవ్వ డం జరుగుతుందన్నారు. భారత దేశంలో స్త్రీలను గౌరవించడం మన సంప్రదాయమని అయితే ఇప్పుడు మారుతున్న సామాజిక మార్పుల వల్ల కొన్ని చోట్ల దుర్ఘటనలు జరుగుతు న్నాయని, అందరూ ఒకే త్రాటిపై నడవగలిగినప్పుడు సమస్యలపై స్పందించి తప్పులను ఎత్తి చూపే మానసిక బలం పెరుగుతుంద న్నారు. ప్రభుత్వం కల్పించే చట్ట భద్రత గురించి మంచి అవగాహన పెంచుకొని మీ సమస్యల పరిష్కరిం చుకోవలన్నా రు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న మండల అభివృద్ధి అధికారి కె నేతాజీ బాలిక, మహిళ సాధికారత – భద్రత రక్షణ వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీఎం బుదాటి శ్రీనివాస రావు, డాక్టర్ సురేష్, పిఎచ్ఈఓ వెంకటేశ్వర్లు, సూపర్ వైజర్ సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీకి 70 తలనొప్పి నియోజకవర్గాలు

**విజయవాడ, డిసెంబర్ 16, (ప్రజాపాలన) :** జమిలి ఎన్నికలు ఖచ్చితంగా వస్తాయనిపిస్తోంది. 2022 లో జమిలి ఎన్నికలు రావడం ఖాయమని కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే సంకేతాలను బట్టి తెలుస్తోంది. విపక్షాలను మరింత వీక్ చేయాలంటే జమిలి ఎన్నికలకు వెళ్లాల్సిందేనని మోదీ మొండి పట్టుదలతో ఉన్నారు. అయితే జమిలి ఎన్నికలు వస్తే ఏపీ సంగతేంటి? జగన్ పరిస్థితి ఏంటి? జగన్ జమిలి ఎన్నికల్లో నెగ్గుకు రాగలరా? లేదా? అనే ప్రశ్నలు సర్వత్రా వినిపిస్తున్నాయి. జమిలి ఎన్నికల ప్రస్తావనను మరోసారి తెలంగాణ మంత్రి కేటీఆర్ సయితం తెచ్చారు. జమిలి ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మరోవైపు తెలంగాణ బీజేపీ నేతలు సయితం ముందుగానే ఎన్నికలు జరుగుతాయని చెబుతున్నారు. దీంతో జమిలి ఎన్నికలు రావడం ఖాయంగా కనిపిస్తుంది.

అయితే జమిలి ఎన్నికలు వస్తే జగన్ కు ఇంకా రెండేళ్లు సమయం మాత్రమే ఉంటుంది. జగన్ అధికారంలోకి వచ్చి కేవలం పదహారు నెలలే అవుతుంది. ఏడాది మొత్తం కరోనాతోనే గడిచిపోయింది. కరోనా వైరస్ కారణంగా ఎలాంటి అభివృద్ధి పనులను జగన్ చేపట్టలేకపోయారు. పోలవరం ప్రాజెక్టు కూడా నత్తనడకనే సాగుతుంది. మరోవైపు రాజధాని ఎక్కడో తెలియక పరిశ్రమలు కూడా ఏపీ వైపు చూడటం లేదు. దీంతో జమిలి ఎన్నికలు వస్తే జగన్ తట్టుకుని నిలబడటం కష్టమేనన్న కామెంట్స్ పార్టీలోనే బలంగా విన్పిస్తున్నాయి. ఇప్పటికే వైసీపీ లో వర్గ విభేదాలు దాదాపు 70 నియోజకవర్గాల్లో భగ్గుమంటున్నాయి. వీటిని సర్దుబాటు చేయడం కూడా జగన్ కు కష్టంగా మారింది. ఎమ్మెల్యేలపై అసంతృప్తి కూడా ఎక్కువగానే ఉంది. ఈ నేపథ్యంలో జగన్ ను కాపాడేది సంక్షేమ పథకాలే. ఆయన పదహారు నెలలుగా అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు ఉపయోగపడతాయని చెబుతున్నారు. అయితే జమిలి ఎన్నికల్లో ప్రస్తుతమున్న పరిస్థితుల్లో జగన్ నెగ్గుకు రావడం కష్టంగానే కన్పిస్తుంది. ఒకవేళ విజయం సాధించినా ఈసారి 151 అన్నది ఒట్టిమాటగా విశ్లేషకులు కొట్టిపారేస్తున్నారు.

## తాలూకా కేంద్రాల్లో నిరసనలకు ఫ్యాప్టో పిలుపు



**బాపట్ల ప్రజాపాలన :** ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించి ఫ్యాప్టో చేపట్టిన ఆందోళన ద్వారా వ్యక్తం చేసిన నిరసనను ప్రభుత్వం పట్టించుకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని సమాఖ్య నాయకులు జి.వి.నారాయణరెడ్డి, కె.నరహరి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉపాధ్యాయుల చలో సెక్రటేరియట్ కు మంచి స్పందన వచ్చిందని, కార్యక్రమం విజయవంతమైందని ఫ్యాప్టో ప్రకటించింది. ఉపాధ్యాయుల ఛలో సెక్రటేరియట్ ను భగ్నం చేసినందుకు నిరసనగా డిమాండ్ల పరిష్కారం కోరుతూ బుధవారం సాయంత్రం రాష్ట్రంలోని అన్ని తాలూకా కేంద్రాల్లో ఉపాధ్యాయులు నిరసన తెలపాలని ఫ్యాప్టో పిలుపు ఇచ్చింది.

ఇవీ డిమాండ్లు... ఉపాధ్యాయ సమస్యలపై పోరాటం చేస్తున్న రాష్ట్ర ఫ్యాప్టో ఛైర్మన్ జి వి నారాయణ రెడ్డి, సెక్రటరీ జనరల్ కె నరహరి ల పై మోపిన అభియోగాలను, కర్నూలు లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిహృదయ రాజు, జిల్లా నాయకులపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించాలి. ఆప్షన్లు ఇచ్చినప్పటికీ వెంటనే రద్దు చేసి మాన్యువల్ కౌన్సెలింగ్ నిర్వహించాలి. బ్లాక్ చేసిన అన్ని ఖాళీలను ఓపెన్ చేయాలి. మీడియం మార్పు వల్ల పోస్టులు కోల్పోయిన అన్ని పాఠశాలకు తిరిగి పోస్టులు పునరుద్ధరించాలి.

## చలో అమరావతిని జయప్రదం చెయ్యండి



**నరసరావుపేట. ప్రజాపాలన :** ఈనెల 17 తేదీన అమరావతి రాజధాని ఉద్యమం 365 రోజులు అయిన సందర్భంగా చలో అమరావతి కార్యక్రమాన్ని మరియు జేఏసీ నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని 'మూడు రాజధానులు వద్దు' అమరావతి ముద్దు అనే నినాదంతో ఐదు కోట్ల ఆంధ్ర ప్రజలు అమరావతి ' రాజధాని లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని సాగే పోరాటంలో పాల్గొని ఈ మతిలేని ప్రభుత్వానికి అమరావతి ఘోష వినపడేవి ఈ విధంగా తరలిరావాలన ఈ మొండి ప్రభుత్వాన్ని కదిలించే వరకు పోరాటం కొనసాగుతుందని ఈనెల 17వ తేదీన సిపిఐ కార్యకర్తలు మరియు జేఏసీ నాయకులు అమరావతికి తరలిరావాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కాసా రాంబాబు తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి ఉప్పలపాటి రంగయ్య ఏ ఐ టి యు సి కార్యదర్శి వైదన వెంకట్ ఏఐఎస్ఎఫ్ నాయకుడు మేకల సంపత్ డేవిడ్ తదితరులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం -ఫ్యాప్టో



**చీరాల(ఒంగోలు) :** ఉపాధ్యాయుల బదిలీలను మాన్యువల్ కౌన్సిలింగ్ ద్వారా నిర్వహించాలని, ఖాళీలను బ్లాక్ చేయకుండా అన్నిటిని చూపించాలని, 16వ తేదీ చేపట్టిన చలో సెక్రటేరియట్ కార్యక్రమానికి వెళ్లకుండా,ఉపాధ్యాయులు, కార్యకర్తలు, ఫ్యాప్టో నాయకుల అరెస్టలను ఖండిస్తూ, ఫ్యాప్టో నాయకుల అరెస్టలకు నిరసనగా, స్థానిక చీరాల యం.ఆర్.ఒ కార్యాలయం వద్ద సాయంత్రం నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఫ్యాప్టో నాయకులు సిద్ధం పాపారావు, జి.సూరిబాబు, ప్రభాకర్‌రావు, జానీ బాష, మల్లేశ్వరరావు, మల్ల రవి, బాలచందర్, రమేష్, రమణరావు, వెంకటేశ్వర్లు, నర్సారెడ్డి, ఇ చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు. వక్తలు మాట్లాడుతూ, ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తూ, కేవలం బదిలీల విషయంలో,ఉపాధ్యాయులను ఈ స్థాయిలో వ్యవహరించడం సరికాదని, అరెస్టు చేసిన నాయకులు విడుదల చేయాలని, ఉపాధ్యాయుల బదిలీలను మాన్యువల్ కౌన్సిలింగ్ ద్వారా నిర్వహించాలని, ఖాళీలను బ్లాక్ చేయకుండా అన్నిటినీ చూపించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తగిన మూల్యం చెల్లించక తప్పదని తెలిపారు.

## రాజధానికి మద్దతుగా సంఘీభావ ర్యాలీ

**రాజుపాలెం, డిసెంబర్ 16 (ప్రజాపాలన) :** అమరావతి రాజధాని కోసం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు సత్తెనపల్లి నియోజకవర్గ నాయకులు డాక్టర్ కోడెల శివరామ్ సారధ్యంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యం లో అమరావతి రాజధానికి మద్దతుగా సంఘీభావ ర్యాలీ చేపట్టారు. అమరావతి రాజధాని సాధనకు నిరంతరం రైతులు జరుపుతున్న అలుపెరు గని ఉథ్యమ ప్రస్తానం 365 రోజులు (సంవత్సరం) పూర్తైన సందర్భంగా గురువారం ఉదయం 10 గంటలకు డాక్టర్ కోడెల కార్యాలయం నుండి ర్యాలీ బయలుదేరి పట్టణ ప్రదాన వీధుల గుండా సాగుతుందని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజుపాలెం మండల పరిధిలోని అన్ని గ్రామాల్లోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా రాజుపాలెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అంచుల నరసింహారావు కోరారు.

## సత్తెనపల్లి ఏరియా ఆసుపత్రిలో సెమీ క్రిస్మస్ వేడుకలు



**సత్తనపల్లి, డిసెంబర్ 16 (ప్రజాపాలన) :** ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న అంబటి మురళీ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ రాజమోహన్ రెడ్డి కొత్త రామ కృష్ణ, సత్తెనపల్లి పట్టణ వై.ఎస్.ఆర్ సీపీ యూత్ అధ్యక్షులు అచుతా శివప్రసాద్, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## బెంగుళూరు,శ్రీశైలం బస్సు సర్వీసులను ప్రారంభం



**జగ్గయ్యపేట -(ప్రజాపాలన):** జగ్గయ్యపేట పట్టణంలోని ఆర్టీసీ డిపో నుండి నూతనంగా బెంగుళూరు, శ్రీశైలం బస్సు సర్వీసులను రాష్ట్ర ప్రభుత్వ విప్,జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను ప్రారంభించారు. ఈ సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన బెంగుళూరు,శ్రీశైలం బస్సు సర్వీసులకు రాష్ట్ర ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను జెండా ఊపి ప్రారంభించారు.

## ముక్త్యాల పాడైన రోడ్డులో కవరేజ్ కోసం వస్తున్న పాత్రికేయునికి ప్రమాదానికి కారకులెవ్వరు




**జగ్గయ్యపేట - (ప్రజాపాలన) :** జగ్గయ్యపేట నియ్జెజక వర్గం మరో ఉదయం పాత్రికేయులు షేక్ హమీద్ ముక్త్యాల గ్రామానికి చెందిన వ్యక్తి. అతను ది:15/12/20 న యస్.జి.యస్ కాలేజీలో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మ్శోహన్ రెడ్డి గారి పర్యటన విషయాలపై ప్రభుత్వ విప్,శాసన సభ్యులు సామినేని ఉదయభాను మరియు మంత్రులు, అధికారిక ప్రోగ్రాం కవరేజి చేయుటకు తన బైకు పై ముక్త్యాల గ్రామం నుండి వస్తుండగా ధ్వంసమైన రోడ్డు అగ్రహారం వద్దకి రాగా రోడ్డు గుంతలలో కుక్క అడంగా రాగా పాత్రికేయులు షేక్ హమీద్ కుక్కని తప్పించబోయి గుంతలో ప్రమాదం వశాత్తు పడి చెయిని విరగొట్టుకోవటం జరిగింది. అగ్రహారం గ్రామ ప్రజలు పాడైన రోడ్డు విషయమై ఎన్నిసార్లు రోడ్డు ఎక్కిన ప్రభుత్వం ఇప్పటి వరకు పట్టించుకోకపోవడం మూలానే తరచుగా ప్రమాదాలు సంభవిస్తున్నాయని నా లాగా మరొకరికి ఇటువంటి సంఘటనలు జరగకూడదని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. ఏది ఏమైన త్వరగా చెడిపోయిన రోడ్డును కొత్త రోడ్డుగా ఏర్పాటు చేయాలని తెలియజేసారు.

## బహిరంగ సభను జయప్రదం చెయ్యండి



**నరసరావుపేట, ప్రజాపాలన :** అమరావతినే రాజధానిగా కొనసాగించాలని 365 రోజులుగా చేస్తున్న రైతుల పోరాటానికి మద్దతుగా 17 న గురువారం ఉదయం 10:30 గంటలకు, అమరావతి, రాయపూడి పెట్రోల్ బంకు దగ్గర అమరావతి జేఏసీ ఆధ్వర్యంలో గొప్ప బహిరంగ సభ జరుగునని. ఈ కార్యక్రమంలో జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు హాజరవుతారు. అమరావతి పరిరక్షణ సమితి నాయకులు,నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాను. డా.చదలవాడ అరవింద బాబు తెలిపారు.

# రసవత్తరంగా కోడిపోరు





**కారంపూడి, ప్రజాపాలన :** పల్నాటి చరిత్ర చిహ్నాలను కాపాడుకొని పల్నాటి చరిత్రను దేశం నలుమూలలకు విస్తరింప చేసే విధంగా కృషి చేయాల్సిన బాధ్యత పలనాటి ప్రాంత ప్రజలపై ఉందని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం పల్నాటి వీరారాధన ఉత్సవాలలో భాగంగా కోడిపోరు ఘట్టంలో పాల్గొన్నారు. బ్రహ్మనాయుడి పందెం కోడి చిట్టిమల్లును ఎమ్మెల్యే పి ఆర్ కె, నాగమ్మ పందెపు కోడి శివంగి దేగను మండల వైయస్సార్సీపి కన్వీనర్ కొంగర సుబ్రహ్మణ్యం పట్టుకొని సాంప్రదాయ ప్రకారం కోడిపందాలను వీర్ల దేవాలయం ప్రాంగణంలో నిర్వహించారు. ఎమ్మెల్యే పి ఆర్ కె (చిట్టి మల్లు) పందెంకోడి 2 సార్లు గెలిచింది. మూడవసారి నాగమ్మ పందెపు కోడి శివంగి దేగ (సుబ్రహ్మణ్యం) గెలిచింది. కోడిపందాలు రసవత్తరంగా కొనసాగాయి. కోడిపందాల ఘట్టాన్ని తిలకించేందుకు ప్రజలు, వీరాచార వంతులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. పందాలను పీఠాధిపతి పిడుగు తరుణ్ చెన్నకేశవ అయ్యవారు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పి ఆర్ కె మాట్లాడుతూ సుమారు తొమ్మిది వందల సంవత్సరాలుగా నిరాఆటంకంగా కొనసాగుతున్నాయని ఈ ఏడాది కరోనా కారణంగా ఉత్సవాలకు అనుమతి ప్రభుత్వం నుండి రాలేదని ఆయన అన్నారు. అయినప్పటికీ వీరాచార వంతులతో వారి ఆచారాన్ని పోగొట్టుకోకుండా వీరాచార పీఠం నిలబెట్టేందుకు ఉత్సవాలు కొనసాగించమని ఆయన అన్నారు. వీర్ల దేవాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఆనాడు బ్రహ్మనాయుడు బినాగమ్మ లు కారంపూడిని వేదికగా చేసుకొని కోడి పందాలు నిర్వహించారు. కోడి పందాలలో ఓడిపోయిన వారు రాజ్యం వదిలి వెళ్లాలని నాగమ్మ ప్రతిపాదిస్తుంది. అందుకు అలరాజు అంగీకరించలేదు బ్రహ్మానాయుడు ఎలాగైనా కోడిపందాల్లో గెలవాలని నిశ్చయించుకొని కోడి పందాలకు సిద్ధపడ్డాడు.

బ్రహ్మానాయుడు కోడి చిట్టిమాల్లు నాగమ్మ కోడి శివాంగి డేగ కోడిపందాల్లో తలపడతాయి. బ్రహ్మానాయుడు కోడి చిట్టిమల్లు మొదటి, రెండో విడతలో విజయం సాధిస్తుంది బంగారు ఆభరణాలు, గులికలు, వజ్రాలు భారీగా సాధించుకుంటారు. నాగమ్మ కుట్రపూరితంగా వ్యవహరించి ఎలాగైనా కోడిపందాల్లో గెలవాలని ముచ్చటగా మూడో పందెం వేసుకుందాం. ఓడిన వారు రాజ్యాన్ని వదిలి వెళ్లాలని తీర్మానించడంతో బ్రహ్మానాయుడు సిద్ధపడతాడు. దీంతో నాగమ్మ కోడి శివంగి డేగ కు విషపూరితమైన కత్తిని కట్టి చిట్టిమల్లు పై వదులుతారు. భీకర యుద్ధం చేసిన చిట్టిమల్లు శివాంగి డేగ కు ఉన్న విషపూరిత కత్తి తగలడంతో అన్న బాల గోపన్న అంటూ రెక్కలు విరుచుకుంటూ పెద్ద కోతపెట్టి వాలిపోతుంది. అది గమనించిన బాలచంద్రుడు మోసం జరిగింది అంటూ నాగమ్మ వర్గీయులపై దాడికి దిగి హతమారుస్తాడు. పందెం షరతుల ప్రకారం బ్రహ్మానాయుడు అతని అనుచరులు అరణ్యవాసానికి వెళతారు. పల్నాటి కథను వీరాచార వంతులు స్థానిక దేవాలయంలో ఆలపించారు. వీరాచార వంతులు వీర్ల దేవాలయం, చెన్నకేశవస్వామి దేవాలయం, వీర్ల అంకమ్మ దేవాలయంలో తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు. కోడి పందాల ఘట్టాన్ని తిలకించేందుకు వైఎస్సార్సీపీ రాష్ట్ర యూత్ యువ జన విభాగం ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి, వైద్యులు గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి, ఎంపీడీవో బాలునాయక్, తాసిల్దార్ ప్రసాద రావు,కారంపూడి ఎస్ ఐ గల రవి కృష్ణ పంచాయతీ ఈఓ కాశీ విశ్వనాథం, కార్యదర్శి పాండురంగా రావు, వైయస్సార్ సిపి నాయకులు చిలుకూరు చంద్రశేఖర్రెడ్డి, బొమ్మిన ఆల్లయ్య, కొమెర పిచ్చయ్య, పాతూరి రామిరెడ్డి, షేక్ అక్బర్, కొత్త బ్రహ్మేశ్వర రావు, గుండా శ్రీనివాసరావు, అంతర గడ్డ ఏసోబు, మేకల శ్రీనివాస్ రెడ్డి, మామిడి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలి

### - సిపిఐ పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు



**జగ్గయ్యపేట (ప్రజాపాలన) :** కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు కలసి ప్రజలపై భారలు మోపుతున్నాయని సిపిఐ జగ్గయ్యపేట పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు అన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశంలో రైతుల ఆందోళనని వక్రీకరిస్తూ రైతు సమస్యలను పక్కదారి పట్టేలా చూడటం దారుణమని ఆయన అన్నారు. ఇప్పటికే ప్రపంచ దేశాలు కరోనా మహమ్మారికి విలవిడ ఆడుతూ ప్రజల పనులు లేక కొనుగోలు శక్తిని కోల్పోతుంటే ప్రధాన మంత్రి మోడీ గ్యాస్ ధరలు పెంచుకుంటూ పోవడం దారుణమని, ఇది రిలెయన్స్ అంబానికి దాసోహమంటూ ప్రజలను పట్టించుకోకపోవడం మూలుగే నక్క పై తాటికాయ పడ్డటు అనే చందంగా మ్జెడీ పరిపాలన ఉందని ఆయన అన్నారు. ఇప్పటికే గ్యాస్ సిలెండర్ సబ్సిడీల డబ్బులు కొనుగోలుదారుల అక్కౌంట్ లోకి డబ్బులు పడకపోవడం, ప్రభుత్వం ప్రజలను వ్యాపార వస్తువులుగా చూడటం దారుణమని ఆయన అన్నారు. ఇదే కాకుండా ఆంధ్ర ప్రదేశ్ లో కూడా ప్రజలకి సంక్షేమ పథకాలందిస్తున్నమన్న పేరుతో పెట్రోలు,డీజిల్ ధరలు తెలంగాణా రాష్ట్రం కన్న లీటర్ కి సుమారు 4 రూపాయల చొప్పున ముఖ్యమంత్రి వైయస్ జగన్ మ్శోహన్ రెడ్డి పన్నులు విధించటం పట్ల ముఖ్యమంత్రికి ప్రజల పట్ల ఉన్న చిత్తశుద్ధి అర్ధమౌతుంది.


వెంటనే పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాల ని, రాష్ట్రంలో పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించా లని లేనియెడల ప్రజల పక్షాణ ఆం దోళన చేస్తామని సిపిఐ జగ్గయ్య పేట పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు ప్రభుత్వాని పత్రికా ప్రకటన ద్వారా డిమాండ్ చేసారు.

## వికలాంగులకు ట్రై సైకిళ్ళను అందించిన ప్రభుత్వ విప్



**జగ్గయ్యపేట -(ప్రజాపాలన):** జగ్గయ్యపేట పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో కృష్ణాజిల్లా విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో వికలాంగులకు ట్రై సైకిళ్ళ ను రాష్ట్ర ప్రభుత్వ విప్,జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను పంపిణీ చేశారు. జగ్గయ్యపేట పట్టణానికి చెందిన యడ్లపల్లి రామకృష్ణ,జగ్గయ్యపేట మండలంలోని మల్కాపురం గ్రామానికి చెందిన దాసరి రవి,రెడ్డిబోయిన గోపయ్య,షేర్ మహమ్మద్ పేట గ్రామానికి కాకర్ల వెంకటేశ్వర్లు కు ట్రై సైకిళ్ళ ను అందజేశారు.

# ప్రభుత్వం గీత కార్మికుల సమస్యలపై దృష్టి సారించాలి : మురళి



**బాపట్ల, ప్రజాపాలన :** జై గౌడ ఉద్యమం నాయకులు ఆధ్వర్యంలో గీత కార్మికుల సమస్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జై గౌడ్ ఉద్యమ నాయకులు రాష్ట్ర అధికార ప్రతినిధి ఉప్పాల మురళి గౌడ్ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ఉన్న గౌడ సంగీయులు గీత కార్మికులకు కార్పొరేషన్ నుంచి వచ్చే నిధులు వీరికి అందేలా చూడాలని గీత కార్మికులకు ప్రత్యేక పరికరాలు అందజేయాలని అదేవిధంగా గీత కార్మికులు ఈ రాష్ట్రం మొత్తం మీద గాని బాపట్ల నియోజకవర్గంలో కానీ మీరు ఎంతో కష్టపడి గీత గీసే కల్లు ఒక గ్రామం లో ఎక్కువ రేటు ఒక గ్రామంలో తక్కువ రేటు అమ్మ కండి అందరూ కలిసికట్టుగా లెటర్ 50 రూపాయలు రెండు లీటర్ల వంద రూపాయలు చొప్పున అందరూ ఒకే రేటు అమ్మాలని అప్పుడు మీ కష్టానికి ఫలితం దక్కుతుందని నిజమైన కష్టజీవులు గీత కార్మికులని బాపట్ల నియోజక వర్గంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా జై గౌడ జాతి కమిటీ రాష్ట్ర కమిటీ అండగా ఉంటుందని తెలియజే శారు. ఈ కార్యక్రమంలో జై గౌడ ఉద్యమం నాయకులు ఉప్పాల శ్రీని వాస్ గౌడ్ సూరగాని రమేష్ గౌడ్ హరికృష్ణ గౌడ్ కర్పూరపు వాసు గౌడ్ మరియు జై గౌడ్ నాయకులు పాల్గొన్నారు.

## పారిశుధ్యంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి


### పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్



**బాపట్ల, ప్రజాపాలన :** పారిశుద్ధ్యం పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగిన ఉండాలి అని ఛందోలు కార్యదర్శి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని ఛందోలు, తదితర గ్రామాలలో వ్యర్ధాల పై యుద్ధం అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయితీ సిబ్బందితో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్క ఇంటికి వెళ్లి మురికి నీరు రోడ్ పైకి రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని సూచించారు. నీటి నిల్వలు అధికంగా ఉన్న ప్రాంతంలో ఫెనాయిల్, మడ్డి ఆయిల్ వేయటం ద్వారా లార్వా చనిపోతుంది అని అన్నారు. తద్వారా దోమలు ప్రబలే తీవ్రత తగ్గుతుంది అన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యర్ధపు నీరు రహదారి, రోడ్ ల పై కి వదిలితే చేర్యాలు తీసుకోవటం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాలను సరైన సమయంలో నాట్లు వెయ్యాలి

### -వ్యవసాయ అధికారి రాజా కిషోర్





**గోనెగండ్ల ప్రజాపాలన న్యూస్ :** గోనెగండ్ల గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే పంటకోత దిగుబడి ప్రయోగా కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని వరి పంట వేసిన 207 సర్వే నంబరులోని పాముల రజాక్ సాబ్,అనే రైతు పొలం ఎంపీకచేసి రైతుల సమక్షంలో 5ని5 మీటర్ల భాగంలో పంట కోత ప్రయోగం నిర్వహించడం జరిగింది దీని ప్రకారం రైతుకు ఎకరాకు వచ్చే దిగుబడిని అంచనా వేసి తెలియపరచడం జరిగింది

ఈ ప్రయోగంలో వచ్చిన దిగుబడి చాలా తక్కువగా ఉంది దానికి గల కారణాలు రైతులను అడిగి తెలుసుకున్నారు

ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి రాజా కిషోర్, హరిప్రసాద్ పాల్గొన్నారు, దిగుబడి తగ్గడానికి గలా కారణాలు సమస్యలను పురుగులు తెగుళ్ల నివారణ గురించి వ్యవసాయ అధికారి రైతులకు వివరంగా చెప్పారు,

నాణ్యమైన విత్తనాలు వాడాలి సరైన సమయంలో నాట్లు వేసుకోవాలని చెప్పారు ఈ కార్యక్రమంలో రైతులు గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు

# ఆర్ఆర్ఆర్ విడుదల అప్పుడేనా..?

యంగ్ టైగర్ ఎన్టీఆర్ – మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ లతో దర్శక ధీరుడు రాజమౌళి రూపొందిస్తున్న భారీ బడ్జెట్ పీరియాడిక్ చిత్రం "రౌద్రం రణం రుధిరం". ఆర్ఆర్ఆర్ పేరుతో ఫేమస్ అయిన ఈ చిత్రంపై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్లలో తారక్ – చరణ్ పెర్ఫార్మెన్స్ కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. దీంతో.. ఈ మూవీ ఎప్పుడెప్పుడు విడుదలవుతుందా? అని దేశవ్యాప్తంగా జనం ఎదురు చూస్తున్నారు.





**చివరి దశలో షూటింగ్..**

కరోన్నా వల్ల నిలిచిపోయిన చిత్ర షూటింగ్.. ప్రస్తుతం శరవేగంగా కొనసాగుతోంది. చిత్రీకరణ చివరి దశకు వచ్చిందని సమా చారం. అయితే.. ఈ మూవీని ఎప్పుడు విడుదల చేయనున్నారనే విషయం ఆసక్తిగా మారింది. మొదట్లో కొన్ని డేట్స్ అనుకున్నప్పటికీ కుదరలేదు. దీంతో.. ఈ సినిమాను దసరాకు రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నాడట జక్కన్న.

**అన్నీ కలిసొస్తాయని..**

థియేటర్లు ఇప్పుడిప్పుడే తెరుచుకుంటున్నాయి. కరోన్నా భయం ఇంకా తొలగిపోలేదు. షూటింగ్ పూర్తయిన తర్వాత పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తవ్వాలి. ఇవన్నీ పూర్తయ్యే సరికి సమ్మర్ వచ్చేస్తుంది. అప్ప టికి అన్ని పనులూ అయినప్పటికీ.. సినిమ్మాను మ్మాత్రం దసర్హా సీజన్‌కే బరిలో నిలపాలని యోచిస్తున్నాడట దర్శక ధీరుడు. అప్పటికి పరిస్థితులన్నీ చక్కబడడంతోపాటు పండగ సీజన్ కావడంతో మంచి వసూళ్లు వస్తాయని భావిస్తున్నా డట. ఏ ముహూర్తం ఫిక్స్ చేస్తారన్నది చూడాలి.

# క్రైసిస్ లోనూ షాకిస్తున్న నేచురల్ స్టార్ మార్కెట్



నేచురల్ స్టార్ నాని బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఇటీవలే నెట్ ఫ్లిక్స్ వెబ్ సిరీస్ కి ఓకే చెప్పాడని ప్రచార మైంది. ఇక టక్ జగదీష్ చిత్రీకర ణలో ఉండగానే.. శ్యామ్ సింఘ రాయ్ చిత్రాన్ని ప్రకటించాడు. ఆ తర్వాత అంటే సుందరానికి అంటూ ఫన్నీ టైటిల్ తో కామెడీ ఎంటర్ టైనర్ ని ప్రకటించిన సంగతి తెలిసి నదే. ఇంద్రగంటితో వీ ఫ్లాపైనా నాని రేంజ్ ఎంతమాత్రం తగ్గలేదన డానికి ఈ లైనప్ పెద్ద ఎగ్జాంపుల్. ఇక అతడి మార్కెట్ రేంజు ఎలా ఉంది? అన్నదానికి తాజాగా లైవ్ ఎగ్జాంపుల్ కనిపిస్తోంది. దాదాపు 50 కోట్ల మార్క్ తో నాని సినిమాల బిజినెస్ చాలా ముందే పూర్తయిపోతుండడం.. అది కూడా ఇంకా సెట్స్‌కి వెళ్లక ముందే డీల్స్ ఖాయ మైపోతుండడం చూస్తుంటే ఆశ్చర్యపో కుండా ఉ ఒడలేం. నాని సినిమాలతో నిర్మాతలు భారీ లాభాలను ఆర్జిస్తున్నారన్న వి శ్లే ష ణ పరిశ్రమలో సాగుతోంది. టక్ జగదీష్ వచ్చే వేసవిలో రిలీజ్ కి వస్తుండగా.. ఈ మూవీ టోటల్ హక్కులను రూ .47 కోట్లకు విక్రయించారని లీకులు అందాయి. అలాగే ఈ నెలలో శ్యామ్ సింఘ రాయ్ చిత్రీకరణను నాని ప్రారం భించనున్నారు. ఇది తన కెరీర్లో అత్యంత ఖరీదైన చిత్రంగా నిలవ నుంది. ఈ మూవీ తర్వాత మైత్రి సంస్థతో వివేక్ ఆత్రేయ చిత్రంలో నటించాల్సి ఉంది. ఈ రొమాంటిక్ కామెడీ ఇంకా సెట్స్ కి వెళ్లకముందే జీ 5 వాళ్లు 52కోట్లకు ఎ టు జడ్ హక్కులను చేజిక్కించుకున్నారన్నది హాట్ టాపిక్ గా మారింది. సాయి తేజ్ సోలో బ్రతుకే సో బెటర్ కి 25కోట్లు చెల్లించిన జీ5 ఇప్పుడు నానీకి ఆల్మోస్ట్ డబుల్ పేమెంట్ ఇస్తోంది. ఎనిమిది నెలలుగా థియేటర్లు తెరవక పోయినా హీరోల క్రేజును బట్టి ఈ రేంజు మార్కెట్ సాగుతుండడం ఆశ్చర్యకరమే. క్రైసిస్ ట్యాలెంటును ఆపలేదనడా నికి ఇదో ఎగ్జాంపుల్‌గా నిలుస్తోంది.

# అందాల మెరుపుతీగకు అదృష్టం కలిసొచ్చేనా?

సినిమాల్లో రాణించాలంటే అందం ఒక్కటే ఉంటే సరిపోదు .. అభినయం కూడా తెలియాలి. ఈ రెండూ ఉన్నాయికదా ఇక దూసుకుపోవచ్చుననుకుంటే పొరపాటే. ఆ రెండింటికీ అదృష్టం కూడా తోడు కావాలి. అప్పుడే అవకాశాలు తలుపుతడటం .. విజయాలు పలకరించడం .. అంచెలంచెలుగా ఎదగడం జరుగుతుంది. లేదంటే అవకాశాలు ముఖం చాటేస్తాయి .. విజయాలు దోబూచులాడతాయి .. అభిమానులతో గ్యాప్ పెరిగిపోతుంది. అందువలన ప్రయత్నాలను పరుగులు పెట్టిస్తూ అదృష్టాన్ని పరీక్షించుకుంటూ ముందుకు వెళ్లడమే. ఈ విషయం అర్థం కావడానికి ఎవరికైనా కొంత సమయం పడుతుంది. ఆ తరువాతనే వెళ్లవలసిన మార్గం స్పష్టంగా కనిపిస్తుంది .. విజయాల పిలుపు వినిపిస్తుంది. గతంలో ఎదురైన పరాజయాలను పక్కన పెట్టేసి కొత్త ఉత్సాహంతో అడుగులు ముందుకు వేయాలేగానీ అనుకున్నది సొంతమై తీరుతుంది. ఇప్పుడు అదే పట్టుదలతో ఓ మెరుపుతీగ తన ప్రయాణాన్ని తిరిగి ప్రారంభించింది. అందమైన ఆ మెరుపుతీగె పేరే 'సిమ్రత్ కౌర్'. ఈ పేరు ఎక్కడో విన్నట్టు అనిపిస్తుంది కదూ. విన్నట్టే కాదు .. చూశారు కూడా! త్వరలో ప్రేక్షకులను పలకరించనున్న 'డర్టీ హరి' సినిమాలో హీరోయిన్ ఈ అమ్మాయినే. సిమ్రత్ కౌర్ .. చాలా నాజూకుగా ఉంటుంది .. ఎల్లోరా గుహల నుంచి ఎగిరొచ్చిన శిల్పంలా ఉంటుంది. అలాంటి ఈ అమ్మాయి 2017లోనే 'ప్రేమతో మీ కార్తీక్' సినిమా ద్వారా తెలుగు తెరకి పరిచయమైంది. ముత్యాలు వర్షిస్తాయేమోననే కళ్లు .. కెంపులు పేర్చినట్టుగా అనిపించే పెదాలు చూసి కుర్రాళ్లు 'ఔరా!' అంటూ నోరెళ్లబెట్టారు. అయితే ఈ సినిమా ఆడకపోవడం వలన ఆమె అందం గురించిన చర్చ జరగలేదు. ఆ తరువాత చేసిన 'పరిచయం'



సినిమాకి కూడా అదే పరిస్థితి ఏర్పడింది. సరైన ఎంపిక లేకపోవడం వలన .. రావలసిన గుర్తింపు రాలేకపోయింది. ఈ నేపథ్యంలో ఈ అమ్మాయి 'డర్టీ హరి' సినిమాకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది. దర్శకుడు ఎమ్మెస్ రాజు ఎలాంటి హడావిడి లేకుండా ఈ సినిమాను పూర్తి చేశారు. ఈ నెల 18వ తేదీన ఈ సినిమా ప్రేక్షకులను పలకరించనుంది. ఈ సినిమాకి సంబంధించిన ట్రైలర్ చూసిన వాళ్లు .. ప్రమోషన్స్ లో సిమ్రత్ ను చూసిన వాళ్లు కొత్తమ్మాయనే అనుకోవడం ఆశ్చర్యం. రొమాంటిక్ పాళ్లు ఎక్కువగా ఉన్న సినిమా కావడంతో ఈ అమ్మాయి అందరి కళ్లలో పడిపోతోంది. ఈ సారి ఎలాగైనా హిట్ కొట్టాలనే కసితో కాస్త గ్లామర్ డోస్ కూడా పెంచేసిందేమో కుర్రాళ్లందరి దృష్టి ఇప్పుడు ఈ సినిమాపైనే ఉంది. చూడాలి .. ఈ సినిమాతోనైనా ఈ మెరుపుతీగకి అదృష్టం కలిసొస్తుందేమో!

# హన్సిక భాగమతి కాంబోకు 'నషా' ఫిక్స్



పిల్ల జమీందార్.. భాగమతి వంటి విభిన్న చిత్రాలతో దర్శకుడిగా విమర్శకుల ప్రశంసలు దక్కించుకున్న దర్శకుడు అశోక్ ఇటీవలే హిందీలో భాగమతి రీమేక్ చేశాడు. ఆ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. ఆ సినిమా పూర్తి అవ్వక ముందే ఒక వెబ్ సిరీస్ ను ఈ దర్శకుడు మొదలు పెట్టాడు. ప్రస్తుతం వెబ్ సిరీస్ లకు మంచి డిమాండ్ ఉన్న కారణంగా దర్శకుడు అశోక్ తో భారీ బడ్జెట్ తో అమెజాన్ ప్రైమ్ వారు వెబ్ సిరీస్ ను నిర్మించారు. షూటింగ్ ముగింపు దశకు వచ్చినట్లుగా సమాచారం అందుతోంది. ఈ వెబ్ సిరీస్ లో హీరోయిన్ గా హన్సిక నటిస్తుంది. హన్సిక విభిన్న పాత్రలో నటిస్తున్న ఈ వెబ్ సిరీస్ కు 'నషా' అనే టైటిల్ ను ఖరారు చేశారు. ఈ టైటిల్ తో వచ్చే ఏడాది ఆరంభంలోనే వెబ్ సిరీస్ ను స్ట్రీమింగ్ చేసేందుకు అమెజాన్ వారు సిద్ధం అవుతున్నారు. ఈ సినిమాలో హన్సిక ను యూత్ ఆడియన్స్ కు నచ్చే విధంగా చూపించబోతున్నట్లుగా దర్శకుడు చెబుతున్నాడు. నషా వెబ్ సిరీస్ తెలుగు మరియు తమిళ భాషల్లో స్ట్రీమింగ్ అవ్వబోతుంది. ఆమె తెలుగులో మరియు తమిళంలో స్టార్ హీరోయిన్ గా గుర్తింపును కలిగి ఉంది. అందుకే ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్లుగా చెబుతున్నారు.

# సాయిధరమ్ తేజ్ ఇంట్రెస్టింగ్ లైనప్



మెగా మేనల్లుడు సుప్రీమ్ హీరో సాయి ధరమ్ తేజ్ బ్యాక్ టు బ్యాక్ మూవీస్ ని లైన్ లో పెట్టారు. ప్రతి రోజు పండగే తరువాత ఇంట్రెస్టింగ్ మూవీస్ ని ఎంపిక చేసుకుంటున్న సాయిధరమ్ తేజ్ ఈ నెల 25న సోలో బ్రతుకే సోబెటర్ మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఇదిలా వుంటే ఇప్పటి వరకు తన వయసుకి తగ్గ పాత్రల్లో నటించి ఆకట్టుకున్న ఈ మెగా హీరో తాజాగా ఓ పొలిటికల్ థ్రిల్లర్ లో నటిస్తున్నారు. దేవా కట్టా తెరకెక్కిస్తున్న ఈ మూవీ సమకాలీన రాజకీయ అంశాల నేపథ్యంలో తెరకెక్కుతోంది. ఈ మూవీ ద్వారా బలమైన సందేశాన్ని కూడా అందించబోతున్నారు. ఇందులో సాయిధరమ్ తేజ్ పాత్ర చాలా కొత్తగా పరిణతితో వుంటుందని తెలుస్తోంది. ఈ చిత్రానికి రిపబ్లిక్ అనే టైటిల్ని అనుకుంటున్నారట. లాక్ డౌన్ తరువాత సినిమాల షూటింగ్ లు మొదలైన విషయం తెలిసిందే. ఇదే సమయంలో సాయి ధరమ్ తేజ్ మూవీ కూడా స్టార్టయింది. ఇప్పటి వరకు 60 శాతం షూటింగ్ పూర్తయింది. ఇందులో సాయిధరమ్ తేజ్ యువ ఐఎఎస్ అధికారి పాత్రలో నటిస్తున్నారు. కొల్లెరు గురించి ఇందులో చర్చిన్నారు. ఇందు కోసం కొంత భాగాన్ని ఏలూరులో చిత్రీకరించారట. ఈ చిత్రంలో రమ్య కృష్ణ పవర్ ఫుల్ పాత్రలో కనిపించనున్నారట. సమ్మర్ లో ఈ చిత్రాన్ని రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఈ మూవీ తరువాత కార్తీక్ దండు దర్శకత్వంలో సాయిధరంతేజ్ మరో చిత్రం చేయబోతున్నారు. ఇది వచ్చే ఏడాది ప్రారంభం అవుతుంది. ఈ మూవీ కూడా కొత్త నేపథ్యంలో వుంటుందని తెలిసింది.

# పీరియాడిక్ మూవీలో విజయ్‌దేవరకొండ..?



యూత్‌లో మంచి క్రేజ్ ఉన్న హీరో విజయ్ దేవరకొండ కథానాయకుడిగా సుకుమార్ దర్శకత్వంలోఓ సినిమా రూపొందనున్న సంగతి తెలిసిందే. ఫాల్కన్ క్రియేషన్స్ బ్యానర్‌లో కేదార్ సలగంశెట్టి నిర్మిస్తున్నారు. ప్రొడ్యూసర్‌గా ఈయనకు ఇదే తొలి చిత్రం. ఈ సినిమాను కూడా ప్యాన్ ఇండియా మూవీగా తెరకెక్కిస్తున్నారు. లేటెస్ట్ సమాచారం ఈ చిత్రంలో విజయ్ దేవరకొండ సిపాయి పా త్రలో కనిపిస్తాడని, ఇండియా–పాకిస్థాన్ యుద్ధ నేపథ్యంలో సినిమా తెరకెక్కుతుందని అంటున్నారు. ప్రస్తుతం విజయ్ దేవరకొండ పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో లైగర్ అనే సినిమాలో నటిస్తోన్న సంగతి తెలిసిందే. మరోవైపు సుకు మార్ కూడా బన్నీతో పుష్ప సినిమా ను తెరకెక్కిస్తున్నారు. ఇద్దరూ ఇప్పటికే కమిట్ అయిన చిత్రా లను పూర్తి చేసుకుని 2022లో ఈ సినిమా కోసం సెట్స్ మీదకు వెళ్లనున్నారు.

# గంగవ్వతో కలిసి నాట్లు నాటిన లాస్య



గంగవ్వ.. ఎలాంటి చదువు లేకపోయినా యూ ట్యూబ్ స్టార్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు. అదే గుర్తింపుతో బిగ్‌బాస్ హౌస్‌లోకి ఎంట్రీ కూడా ఇచ్చారు. అయితే మట్టి వాసనకు అలవాటు పడ్డ ఆమె, ఏసీ గదుల్లో ఇమడలేక తనకు తానుగా బిగ్‌బాస్ హౌస్ నుండి బయటకు వచ్చేసింది. అయితే ప్రేక్షకులు, బిగ్‌బాస్ కంటెస్టెంట్స్ ఆదరణను దక్కించుకుంది. ప్రస్తుతం సొంతూరు లంబాడిపల్లెలో ఉంటున్న గంగవ్వను మరో బిగ్‌బాస్ కంటెస్టెంట్ లాస్య కలిసింది. బిగ్ బాస్ హౌస్‌లో లాస్యను గంగవ్వ తన పెద్దబిడ్డ అంటూ పిలిచేది. గంగవ్వను కలిసిన లాస్య ఆమెలాగానే చీర కట్టుకుని పొలాల్లో తిరిగింది. ఆమెతో కలిసి అక్కడి పనులన్నీ చేసింది. గంగవ్వతో కలిసి భోజనం చేసింది. పొలంలోకి దిగి నాట్లు కూడా నాటింది. ఈ వీడియోను లాస్య తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది. ఈ వీడియో ఇప్పుడు నెట్టింట హల్‌చల్ చేస్తుంది.

# ప్రపంచ సుందరికి ఎందుకనో ఏదీ కలిసి రాదు



2017 లో ప్రపంచసుందరిగా కిరీటం గెలుచుకుంది మానుషి చిల్లర్. అప్పటి నుంచి ఈ అమ్మడు బాలీవుడ్ ఎంట్రీ గురించి ఎంతగానో తహతహలాడింది. కానీ ఇప్పటివరకూ అవకాశం దక్కించుకోవడంలో విఫలమైంది. మిస్టర్ పెర్ఫెక్ట్ అమీర్ ఖాన్.. కింగ్ ఖాన్ షారూక్.. సల్మాన్.. రణవీర్ లాంటి హీరోల సరసన నటించాలనుందని బహిరంగంగానే ప్రకటించిన మానుషికి అప్పట్లో యశ్ రాజ్ ఫిలింస్ లాంటి ప్రతిష్ఠాత్మక నిర్మాణ సంస్థలో తెరకెక్కనున్న భారీ హిస్టారికల్ చిత్రంలో అవకాశం దక్కించుకుంది. భారతదేశ రారాజు పృథ్వీరాజ్ చౌహన్ బయోపిక్ లో ఊహించని విధంగా మానుషికి ఈ ఛాన్స్ దక్కింది. కిలాడీ అక్షయ్ కుమార్ ఈ చిత్రంలో టైటిల్ పాత్రను పోషిస్తున్నారు. రాణి సంయుక్త పాత్రలో మానుషి నటిస్తోంది. హిస్టారికల్ బ్యాక్ డ్రాప్ ఈ సినిమాకి ఎగ్జయిటింగ్ పాయింట్. పింజర్.. మొహల్ల అస్సీ లాంటి భారీ చిత్రాల్ని తెరకెక్కించిన చంద్రప్రకాష్ ద్వివేది ఈ సినిమాకి దర్శకత్వం వహిస్తున్నారు. భారీ బడ్జెట్ తో ఆదిత్య చోప్రా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. దురదృష్టమో ఏమో కానీ ఈ అమ్మడికి ఆఫర్ దక్కినా ఈలోగానే మహమ్మారీ వల్ల మూవీ షూటింగ్ వాయిదా పడింది. ఎట్టకేలకు కొంత గ్యాప్ తర్వాత షూటింగ్ జరుగుతోందని తెలుస్తోంది. తాజాగా ఈ చిత్రం గురించి మాట్లాడుతూ "రెండు సంవత్సరాల క్రితం నేను మిస్ వరల్డ్ కిరీటం గెలిచిన అదే రోజున పృథ్వీరాజ్ కోసం నా మొదటి షాట్ చిత్రీకరించారు. అదంతా ఒక బ్యూటిఫుల్ ఇన్సిడెంట్. నవంబర్ 18 ఖచ్చితంగా నా జీవితంలో అత్యంత ప్రత్యేకమైన రోజు. నా జీవితంలో రెండు అతిపెద్ద మైలురాళ్ళు ఒకే రోజున సాధ్యమైంది. నాకు చాలా ఆనందంగా ఉంది. నా తొలి చిత్రానికి మొదటి షాట్ లో నటించడం ఎగ్జయిట్ చేసింది అని తెలిపింది. అలాగే తాను మిస్ యూనివర్స్ కోసం పోటీపడే రోజులను తలుచుకుని నేటి మాల్దీవుల విహారానికి సంబంధించిన ఫోటోని మానుషి షేర్ చేసింది. బికినీ బీచ్ సెలబ్రేషన్ లో ఫుల్ గా చిల్ అవుతున్న మానుషి ఫోటో యూత్ లో వైరల్ గా మారింది.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed at Unyted Publications from H.no.# 5+-61-3,Rajendra Nagar,Seethampeta,Visakhapatnam-16,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16, Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com